# సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం



బ్రహ్మంగారిమఠం, జూలై 22, ప్రభాతవార్త :
మండలంలోని రేకలకుంట పంచాయతీ పరిధిలోని గ్రామాల అభివృద్ధికి కార్పొరేట్ సామాజిక బాధ్యత సిఎస్ఆర్ నిధులను వినియోగిస్తూ రిత్విక్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ముందుకు వచ్చిందని ఇందులో భాగంగా జెడ్. కొత్తపల్లె గ్రామంలో క్రీడా మైదానం నిర్మాణంతో పాటు ప్రధాన రహదారి నుంచి గ్రామంలోని అంతర్గత వీధి వరకు రోడ్డు కనెక్టివిటీ పనులను టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కానాల మల్లికార్జునరెడ్డి బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కానాల మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులు సమర్థవంతంగా వినియోగించడం అభినందనీయమని అన్నారు. గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. రిత్విక్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ యాజమాన్యం గ్రామాల అభివృద్ధికి సహకరించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు, పెరుగు వీరయ్య, గుజ్జు రామాంజనేయులు, పుటాలశివాయాదవ్, పెరుగు నాగేంద్ర, గ్రామస్తులు పాల్గొన్నారు.


ప్రభాత
# కడప - అన్నమయ్య



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



గురువారం 23 జూలై 2026


# జాతీయ రహదారికి ఇల్లు స్థలాలు కోల్పోయిన వారికి పరిహారమా అందిస్తాం : జాయింట్ కలెక్టర్



లక్కిరెడ్డిపల్లి, జూలై 22, ప్రభాతవార్త:
వేంపల్లి రాయచోటి జాతీయ రహదారికి ఇరుపక్కల ఇల్లు స్థలాలు కోల్పోయిన వారికి ఎవరైనా మిగిలి ఉంటే వారికి తొందరలో నష్టపరిహారం అన్నిస్తామని జెసి శివ నారాయణ శర్మ పేర్కొన్నారు బుధవారం సాయంత్రం తాసిల్దార్ కార్యాలయాన్ని ఆయన పరిశీలించారు 1921 కాలంలో నిర్మించిన తాసిల్దార్ కార్యాలయం పూర్వకాలం రికార్డులు సక్రమంగా ఉన్నాయా లేదా వర్షానికి తడుస్తున్నాయా కొత్త గదులు నిర్మాణం చేపట్టాలా అన్న విషయాలపై జెసి శివ నారాయణ శర్మ ఆరా తీశారు అంతేకాకుండా గతంలో పూర్వకాల రికార్డులు సక్రమంగా చదులు పట్టకుండా చూడాలన్నారు అనంతరం జాతీయ రహదారి విరుపక్కల ఇల్లు స్థలాలు కోల్పోయిన వారితో మాట్లాడి పరిహారం అందని వారికి పరిహారం అందిస్తామన్నారు అంతే కాకుండా రోడ్డు పనులను పూర్తిస్థాయిలో జరపాలని ఎక్కడ పెండింగ్ లేకుండా రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు తహసిల్దార్ క్రాంతికుమార్ ఆర్ఐఒ రాజేష్ విఆర్ఓ వెంకోజీ బాధితులు పాల్గొన్నారు.

## పట్టణంలో నీటి ఎద్దడి లేకుండా

# చర్యలు తీసుకోవాలి

**నీటి సరఫరాకు అదనపు ట్యాంకర్లను ఏర్పాటు చేయండి**

**జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్**



మదనపల్లె, జులై 22 ప్రభాతవార్త :
మదనపల్లె పట్టణంలో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా తక్షణం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలో నెలకొన్న నీటి ఎద్దడిపై పలు ప్రాంతాల్లో కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ప్రమీల, మున్సిపల్ ఇంజనీర్లతో కలసి క్షేత్రస్థాయిలో నీటిసరఫరాపై పరిస్థితిని పరిశీలించారు. తొలుత రామారావుకాలనీలోని సంపును పరిశీలించి సంపుద్వారా నీటిసరఫరా వ్యవస్థను గురించి అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీటిసరఫరాను వేగవంతం చేయాలని ప్రజలు ఎవరూ నీటి ఎద్దడితో ఇబ్బందులు పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అవసరమైన అగ్నిమాపక శాఖ వాహనాలను వినియోగించాలని సూచించారు. అధనంగా ట్యాంకర్లు అవసరమైతే రవాణాశాఖ అధికారులు ప్రైవేటు వాహనాల యాజమాన్యాలతో సమన్వయం చేసి మున్సిపాలిటికి నీటిసరఫరాకు గానూ అవసరమైన వాహనాలను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అనంతరం వేంపల్లి చెరువును సందర్శించి నీటి లభ్యత, బోర్ల పరిస్థతి, నీటిసరఫరాకు చేపడుతున్న చర్యలను కలెక్టర్ పరిశీలించారు. పట్టణంలో నీటి సరఫరా వ్యవస్థను పూర్తిగా స్ట్రీమ్‌లైన్ చేయాలని కమిషనర్‌కు సూచించారు. నీటిసమస్య పరిష్కారం అయ్యేవరకు అధికారులు క్షేత్రస్థాయిలోనే ఉండి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ప్రజలకు నిరంతరాయంగా సురక్షితమైన నీటిసరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ రవీంద్రనాయక్, అగ్నిమాపక శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకంలో

# జిల్లాకు కొత్త దిశ..!

**పెండ్లిమర్రి మండలంలో స్మార్ట్ కిచెన్ల పరిశీలన**

**జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి**



పెండ్లిమర్రి, జులై 22, ప్రభాతవార్త: పెండ్లిమర్రి మండలంలోని వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలస్మార్ట్ కిచెన్‌ను జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి బుధవారం పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు, కిచెన్లలో ఆహార తయారీ, పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలు, రవాణా, పాఠశాలలకు భోజనం చేరవేత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గత ఏడాది కడప నగరపాలక సంస్థ పరిధిలోని 2 మండలాల్లో ప్రయోగాత్మకంగా ప్రారంభించిన స్మార్ట్ కిచెన్లు విజయవంతం కావడంతో ఆ అనుభవాన్ని ఆదారంఠ తీసుకొని ఇప్పుడు జిల్లాలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్మార్ట్ కిచెన్ పరిధిలోకి తీసుకురావాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. రోజుకు 32 వేల మందికి పైగా విద్యార్థులకు స్మార్ట్ కిచెన్లలో తయారైన పరిశుభ్రమైన, నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు. రోజూ లక్ష మంది విద్యార్థులకు సెంట్రల్ స్మార్ట్ కిచెన్ల ద్వారా భోజనం అందించే బృహత్తర కార్యక్రమాన్ని త్వరలోనే అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఆహార నాణ్యత, రుచి, ఉష్ణోగ్రత, సమయపాలన, రవాణా విధానం వంటి అంశాలను నిరంతరం పరిశీలిస్తున్నామన్నారు. స్మార్ట్ కిచెన్ వ్యవస్థలో ప్రజల భాగస్వామ్యానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని భోజనం చేసిన ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు ప్రతి రోజు సాయంత్రం సందేశం పంపించి వారి అభిప్రాయాలను సేకరిస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాల సమర్థ నిర్వహణ వల్లే స్మార్ట్ కిచెన్ వ్యవస్థ విజయవంతంగా కొనసాగుతోందని ప్రశంసించారు. అనంతరం విద్యార్థులకు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తనూజ, డీఈవో శంషుద్దీన్, ఎస్ఎస్ఏ పీవో అనురాధా, డీఆర్డీఏ పీడీ రాజ్యలక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ఏడుకొండలు, పీఆర్ ఎస్ఈ మద్దన్న, ఏపీసీఎన్ఎఫ్ డీపీఎం ప్రవీణ్‌కుమార్, పెండ్లిమర్రి తహసీల్దారు శోభన్‌బాబు, ఎంఈవో-2 గంగాధర్ నాయక్, ఏటీఎం వెంకట సుబ్బమ్మ, సంబంధిత శాఖల అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, మండల విద్యాశాఖాధికారులు, కిచెన్ మేనేజర్లు, ఫుడ్ ట్రాక్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ధ్వజారోహణం



నందలూరు, జులై 22 ప్రభాతవార్త :
జిల్లాలో ప్రసిద్ధి గాంచిన నందలూరు శ్రీ సౌమ్యనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజు బుధవారం ఉదయం ధ్వజారోహణ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు సాయిక్రిష్ణ, సునీల్ కుమార్, పాంచరాత్ర ఆగమ పండితులు మనోజ్, పవన్, పార్థసారధి, రంగనాధాచార్యులు, వేదపారాయణం, సంతోష కృష్ణశర్మ, లావణ్య రామశర్మ ల ఆధ్వర్యంలో గజ స్థంభం పై గరుడ చిహ్నంతో ఉండే పతాకాన్ని ఎగరవేసి ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. ధ్వజారోహణం బ్రహ్మోత్సవాలకు సూచిక. సకల దేవతలకు ఆహ్వానం పలికే ధ్వజారోహణంలో మహావిష్ణువుకు గరుత్మంతుడు ప్రియ వాహనం. కావున ఆ గరుడ నిలువెత్తు రూపం 20 మీటర్ల నూతన వస్త్రం పై పసుపు, కుంకుమ, తైలంతో చిత్రీకరించారు. దీనినే ధ్వజపటం అంటారు. ఈ నూతన వస్త్రం ధ్వజస్తంభంపై ఎగరవేస్తే సకల దేవతలు బ్రహ్మోత్సవాలను తిలకిస్తారని ప్రతీతి. వేద మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాలు మధ్య గరుడ ధ్వజ పటాన్ని ధ్వజస్తంబాగ్రహమునకు లాగారు దీంతో ధ్వజారోహణం పూర్తయింది. రాత్రి యాలి వాహనంపై మహా తేజోవంతుడు శ్రీ సౌమ్యనాధుడు శ్రీదేవి భూదేవితో కలిసి విశేషాలంకరణ లో పురవీధుల్లో ఊరేగుతూ భక్తజన కోటికి దర్శనమిచ్చారు. భక్తులు కాయ కర్పూరం సమర్పించి మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఒ ఎన్. రవి, డిప్యూటీ ఈవో ప్రశాంతి, సూపరింటెండెంట్ హను మంతయ్య, ఆలయ ఇన్స్పెక్టర్ దిలీప్ కుమార్‌లు పాల్గొన్నారు.

**బ్రహ్మోత్సవాలలో నేడు**

ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు గురువారం ఉదయం పల్లకిసేవ ,గ్రామోత్సవం, తిరుమంజనం . రాత్రికి హంస వాహనంపై శ్రీ సౌమ్యనాథ స్వామి గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు టిటిడి అధికారులు తెలిపారు.

## ఎరువుల అమ్మకాలపై అధికారులు

# నిఘా పెట్టాలి

**ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, జూలై 22 ప్రభాతవార్త
ఎరువుల అమ్మకాలపై అధికారులు నిగా పెట్టాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి నెహ్రూ రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నీటి కొరత కారణంగా అనేక ప్రాంతాల్లో రైతులు పంటలు సాగు చేయలేని పరిస్థితి ఏర్పడిందని, వర్షాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. పశువుల మేత కొరత కూడా తీవ్రంగా ఉందని పేర్కొన్నారు. రైతులతో పాటు వ్యవసాయ కూలీలు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో చదువుకునే పిల్లలందరికీ ఆర్థిక సహాయం అందించడం కూటమి ప్రభుత్వ ప్రత్యేకత అని ఎమ్మెల్యే తెలిపారు. గతంలో అమ్మ ఒడి పేరుతో ఒకరికే పరిమితం చేసి వైసీపీ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కేంద్ర సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, 2029 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని చెప్పారు. వైసీపీ పాలనలో ఆర్థికంగా దెబ్బతిన్న రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు గాడిలో పెడుతున్నారని అన్నారు. ఎరువులు, యూరియాను అధిక ధరలకు విక్రయిస్తున్నారనే రైతుల ఫిర్యాదులపై అధికారులు వెంటనే చర్యలు తీసుకుని ధరలను నియంత్రించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సమావేశంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, మాజీ కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ**



రామాపురం జూలై 22 ప్రభాతవార్త:
భూ సమస్యల పైన వచ్చే రైతులను రెవిన్యూ కార్యాలయాలు చుట్టూ తిప్పుకోకుండా వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ అన్నారు. బుధవారం ఆయన రామాపురం తాసిల్దార్ కార్యాలన్నీ అకస్మకంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన తాసిల్దార్ కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు రైతులు వివిధ రకాల సర్టిఫికెట్ల కోసం వచ్చే ప్రజలను ఇబ్బంది పెట్టకుండా తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలని తాసిల్దార్ వెంకటేషులకు సూచించారు అనంతరం ఆయన మండలంలోని కల్పనాయి చెరువు గ్రామం లోని సర్వే నెంబర్ 47 ఎల్ పి నెంబర్ 1519లో బయోగ్యాస్ కేటాయించిన 150 ఎకరాల భూమిని పరిశీలించారు. ఆయన వెంట రాయచోటి ఆర్డిఓ శ్రీనివాసులు, తాసిల్దార్ వెంకటేశులు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సమద్ ఖాన్ మండల సర్వేర్ వాసుదేవ రెడ్డి వీఆర్వోలు సిబ్బంది పాల్గొన్నారు

# అదనపు కట్నం వేధింపుల కేసు నమోదు

ముద్దనూరు, జూలై 22 ప్రభాతవార్త:
అదనపు కట్నం కోసం వివాహితను శారీరకంగా, మానసికంగా వేధించిన ఘటనపై ముద్దనూరు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు సీఐ నగేష్ బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ముద్దనూరు మండలం యామవరం గ్రామానికి చెందిన 29 ఏళ్ల వివాహిత భ్రమరాంబ ఫిర్యాదు మేరకు, అనంతపురం జిల్లా, యల్లనూరు మండలం పాతపాలెం గ్రామానికి చెందిన ఆమె భర్తతో పాటు కుటుంబ సభ్యులు అదనపు కట్నం తీసుకురావాలని ఒత్తిడి చేస్తూ శారీరకంగా, మానసికంగా వేధించారని, దుర్భాషలాడి దాడికి పాల్పడ్డారని పేర్కొన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు భర్తతో పాటు కుటుంబ సభ్యులైన మొత్తం ఐదుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# రైల్వే ఆధునీకరణతో పాటు ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు



రైల్వే స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఎంపీ మేడా రఘునాథరెడ్డి

రాజంపేట, జూలై 22 ప్రభాతవార్త :
రైల్వే ఆధునికరణ ఎంత అవసరమో అదే విధంగా ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కూడా అంతే అవసరమని వైసిపి రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథ్ రెడ్డి అన్నారు. బుధవారం పార్లమెంటు రైల్వే స్టాండింగ్ కమిటీ సమావేశంలో భాగంగా "భారతీయ రైల్వే ఆధునీకరణ" అంశంపై నిర్వహించిన సమావేశంలో రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైల్వేల ఆధునికరణకు సంబంధించి తన అభిప్రాయాలను సమావేశంలో వివరించారు.

## కలికిరి మండలంలో

# జేసీ సుడిగాలి పర్యటన



కలికిరి, జులై 22, ప్రభాతవార్త:
అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్(జేసీ) శివనారాయణ శర్మ బుధవారం కలికిరి మండలంలోని పత్తేగడ, మర్రికుంటపల్లె పంచాయతీల్లో పర్యటించారు. పత్తేగడ పంచాయతీ కొర్లకుంట రెవెన్యూ గ్రామంలో సర్వే నెంబర్ 110లో పెట్రోలు పంప్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి ప్రొప్రైటర్లు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఆ స్థలాన్ని జేసీ పరిశీలించారు. అదే విధంగా మర్రికుంటపల్లె పంచాయతీలో గతంలో సర్వే నెంబరు 440/1 2 ఎకరాల స్థలాన్ని సీఆర్‌పీఎఫ్‌కు ప్రభుత్వం కేటాయించడం జరిగింది. అధికారులు ప్రహరీగోడతో పాటు క్వాటర్స్, శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ప్రహరీగోడ లోపల మర్రికుంటపల్లె పంచాయతీ గ్రామ దేవతలైన అక్కవారి అమ్మవార్ల గుడి ఉంది. గుడి ఉన్న స్థలం సీఆర్‌పీఎఫ్ కేటాయించడంతో సీఆర్‌పీఎఫ్ అధికారులు ప్రహరీగోడ నిర్మించడం జరిగింది. దీంతో మర్రికుంటపల్లె గ్రామస్థులు అమ్మవారి ఆలయానికి వెళ్లేందుకు పూజలు నిర్వహించేందుకు ఇబ్బందికరంగా మారింది. ఈ సమస్యను మర్రికుంటపల్లె పంచాయతీ గ్రామస్థులు పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దీంతో ఎమ్మెల్యే అక్కగార్ల అమ్మవారి గుడికి వెళ్లేందుకు ఉన్న దారి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దీంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జేసీ శివనారాయణ శర్మ మర్రికుంటపల్లె గ్రామ పంచాయతీలో ఉన్న 440/1 సర్వే స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ అమ్మవారి ఆలయానికి వెళ్లేందుకు సీఆర్‌పీఎఫ్ కేటాయించిన స్థలం ఇవ్వాలని దానికి అనుగుణంగా మరో ప్రభుత్వ స్థలం సీఆర్‌పీఎఫ్‌కు కేటాయించడం జరుగుతుందన్నారు. అమ్మవారి ఆలయానికి ప్రజలు, మహిళలు వెళ్లి పూజలు నిర్వహించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జేసీ పేర్కొన్నారు. ఆలయ దారి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరగడం వెంటనే ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే దిశగా జేసీ చర్యలు తీసుకోవడంతో గ్రామస్థులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఆ కార్యక్రమంలో పీలేరు ఆర్డీవో నారాయణరెడ్డి, కలికిరి తహసీల్దారు సయిద్ అహ్మద్, కలికిరి సర్వేయర్ రెడ్డప్ప, అధికారులు పాల్గొన్నారు.

## తల్లుల ఖాతాల్లో తల్లికి

# వందనం నిధులు జమ


4వ పేజీలో


# ట్రాన్స్‌ఫార్మర్ ఎత్తు పెంచిన సిబ్బంది

**విద్యార్థికి విద్యుత్ షాక్ వార్తపై స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు**



మదనపల్లె క్రైం, జూలై 22 ప్రభాతవార్త.
మదనపల్లె మండలం జోలపేట వద్ద రోడ్డు పక్కన వెళ్తున్న విద్యార్థికి కరెంటు షాక్ కు గురై గాయపడిన సంఘటన వార్త దినపత్రికలో బుధవారం ప్రచురితమైన విషయం తెలిసిందే. దీంతో వార్తపై విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించారు. ఈ ఘటనకు సంబంధించి అధికారులు తెలిపిన వివరాల ప్రకారం విద్యార్థి కె. అభిలాష్ పాఠశాల ముగిసిన తర్వాత తోటి విద్యార్థులతో కలిసి ఇంటికి వస్తున్న సమయంలో, రోడ్డు పక్కన ఉన్న 25 కెవి డీటీఆర్ (ట్రాన్స్‌ఫార్మర్) సమీపంలో మరో విద్యార్థి ప్రమాదవశాత్తు తోసివేయడంతో అభిలాష్ జారి డీటీఆర్ నిర్మాణంపై పడిపోయాడని ప్రాథమిక పరిశీలనలో నిర్ధారణకు వచ్చారు. ఈ ప్రమాదంలో విద్యార్థికి స్వల్ప గాయాలయ్యాయని, వెంటనే అతనికి ఆసుపత్రిలో చేర్చి మెరుగైన వైద్య చికిత్స అందిస్తున్నామని తెలిపారు. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన విద్యుత్ శాఖ, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు తక్షణ చర్యలు చేపట్టింది. రోడ్డు పక్కన ప్లింత్‌పై ఉన్న ఆ ట్రాన్స్‌ఫార్మర్ ఎత్తును వెంటనే పెంచినట్లు తెలిపారు. ప్రజల మరియు విద్యార్థుల భద్రత దృష్ట్యా అవసరమైన అన్ని ముందస్తు రక్షణ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# 32 గ్రామాల్లో ఐదో విడత భూ రీసర్వే

**జిల్లా సర్వేయర్ శాంతరాజ్**



పీలేరు, జూలై 22 ప్రభాతవార్త:
జిల్లాలో 32 గ్రామాల్లో ఐదో విడత భూ రీసర్వే చేస్తున్నట్లు జిల్లా సర్వేయర్, భూముల రికార్డు అధికారి శాంతరాజ్. పి.యస్. అన్నారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఐదో విడత 22 మండలాల్లో 32 గ్రామా ల్లో సర్వే జరుగుతున్నట్లు తెలిపారు. 1.50 లక్షల ఎకరాల్లో రీసర్వే చేపడు తున్నట్లు చెప్పారు. పీలేరు రెవెన్యూ డివిజన్లో 8 మండలాల్లోని 11 గ్రామాల్లో రీసర్వే జరుగుతోందని తెలిపారు. పీలేరు మండలం దొడ్డిపల్లె గ్రామంలో రీసర్వే జరుగుతున్నట్లు చెప్పారు. భూసర్వేలో తప్పు ఒప్పులు లేకుండా ప్రతి గ్రామంలోనూ రైతులకు ముందే సమాచారం ఇచ్చి, రైతుల సంక్షేమంలో భూ రీసర్వే చేపట్టాలన్నారు. ఆగష్టు నెల ఆఖరులోపు రీసర్వే పూర్తి చేయాలన్నా రు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎం. శివకుమార్, డీఐఓస్ టి. బాలకుళ్ళా యస్వామి, డీటీ ప్రసాద్, ఆర్ప మురగయ్య, సర్వేయర్ రెడ్డిశేఖర్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పింగళి వెంకయ్య సేవలు అమూల్యం

### ఘనంగా జాతీయ పతాక స్వీకరణ దినోత్సవం



చౌడేపల్లి, జూలై 22, ప్రభాతవార్త: జాతీయ జెండా సృష్టికర్త పింగళి వెంకయ్య సేవలు అమూల్యమైనవని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ ఇస్సా నాగలక్ష్మి అన్నారు. మండల కేంద్రమైన చౌడేపల్లి బజారు వీధిలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ప్రాంగణంలో జాతీయ పతాక స్వీకరణ దినోత్సవాన్ని వాసవి క్లబ్ వనిత క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ ఇస్సా నాగలక్ష్మి ప్రసంగిస్తూ 1947 జూలై 22న రాజ్యాంగ సభ మన త్రివర్ణ పతాకాన్ని అధికారికంగా ఆమోదించిందని, ఆ చారిత్రాత్మక ఘట్టాన్ని పురస్కరించుకుని ప్రతి ఏటా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నేలకు చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు పింగళి వెంకయ్య మన జాతీయ జెండాను రూపొందించడం మనందరికీ గర్వకారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గౌరవాధ్యక్షులు మునిరామకుమార్, వాసవి క్లబ్ వనితా క్లబ్ అధ్యక్షులు శ్రీనాథ్, రంగవల్లి, కార్యదర్శులు లోకేష్, నాగలక్ష్మితో పాటు క్లబ్‌సభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# జేఏసీ కో చైర్మన్‌గా కంబగిరి



ప్రొద్దుటూరు అర్బన్, జూలై 22, ప్రభాతవార్త : ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి ప్రొద్దుటూరు తాలూకా కో చైర్మన్ గా నీలం కంబగిరి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జేఏసీ చైర్మన్ రామసుబ్బయ్య యాదవ్ తెలియజేశారు. మంగళవారం సాయంత్రం ఎన్జీవో హోమ్ లో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా జేఏసీ సెక్రటరీ జనరల్ పాలెం మహేష్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పాలెం మహేష్ బాబు, రామసుబ్బయ్య యాదవ్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో జేఏసీ కీలకమైన పాత్ర పోషిస్తున్నదని, సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న అనేక సమస్యల పరిష్కారానికి ఐక్య ఉద్యమాలు దోహదపడతాయని తెలిపారు. రాబోయే రోజుల్లో పిఆర్సి కమిటీతో పాటు మధ్యంతర భృతి, ఉపాధ్యాయులకు గుదిబండగా మారిన టెట్ నుండి మినహాయింపును, పెన్షనర్లకు అడిషనల్ క్వాంటం పెన్షన్ సాధించుకోవడానికి ఏపీ జేఏసీ భవిష్యత్ కార్యాచరణతో ముందుకు వెళుతున్నదని తెలిపారు. జేఏసీ చేపట్టబోయే కార్యక్రమాలలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొని గళాన్ని వినిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు సివి రమణ, ఎస్ ఫయాజుద్దీన్, శశికిరణ్ ఎన్జీవో నాయకులు మధు తదితరులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఏవో

### ప్రధానమంత్రి పంట బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



ముద్దనూరు, జూలై 22, ప్రభాతవార్త: ముద్దనూరు మండలంలోని నల్లబల్లె, చిన్న దుద్యాల గ్రామాల్లో బుధవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాతావరణ ఆధారిత ప్రధానమంత్రి పంట బీమా పథకం కింద ప్రీమియం చెల్లించేందుకు ఈ నెల 24వ తేదీ వరకు మాత్రమే అవకాశం ఉందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తప్పనిసరిగా పంట బీమాలో నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలో సాగులో ఉన్న ప్రొద్దుతిరుగుడు పంటను పరిశీలించిన ఆయన, పూత దశలో బెట్టకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. పంటకు అవసరమైన మేరకు క్రమం తప్పకుండా నీటి తడులు ఇవ్వాలని, పువ్వులు వికసించే దశలో ఒక లీటరు నీటికి రెండు గ్రాముల బోరాక్స్ కలిపి పిచికారీ చేయడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చని వివరించారు. రైతులు నూనెగింజల పంటల సాగుపై మరింత దృష్టి సారించాలని, ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన అన్ని పంటలను తప్పనిసరిగా పంట నమోదులో నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కూటమి నాయకులు మదన్ మోహన్ రెడ్డి, పద్మనాభ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సుబ్బమ్మ, నాగపావని, అనసూయ, నాగలక్ష్మి దేవి, గ్రామ వ్యవసాయ సహాయకుడు రెడ్డి భాషతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## పులివెందుల గ్రంథాలయానికి 45 నవలలు విరాళం



పులివెందుల, జూలై 22, ప్రభాతవార్త : పులివెందుల పట్టణంలోని గ్రంథాలయానికి ఇరిగేషన్ శాఖలో సూపరింటెండెంట్‌గా పనిచేసి పదవీ విరమణ పొందిన అన్నారెడ్డి మధుసూదన్ రెడ్డి 45 నవలలను అందజేశారు. పాఠకుల విజ్ఞానాభివృద్ధికి, ముఖ్యంగా యువతలో పఠనాసక్తిని పెంపొందించేందుకు పుస్తకాలు అందించడం అభినందనీయమని గ్రంథాలయ సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ తరపున లైబ్రేరియన్ కృష్ణ కిషోర్ రెడ్డి, అన్నారెడ్డి మధుసూదన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రంథాలయ అభివృద్ధికి దాతలు, పుస్తక ప్రియులు మరింతగా సహకరించాలని ఆయన కోరారు.

# తితిదే నిధులతో వాల్మీకిపురం, తరిగొండ ఆలయాల స్వరూపం మారుతోంది

### వాల్మీకిపురం, తరిగొండ రూ.7.23 కోట్ల పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కిషోర్



ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి స్వాగతం పలుకుతున్న అర్చకులు

వాల్మీకిపురం, జూలై 22, ప్రభాతవార్త: వాల్మీకిపురం, గుర్రంకొండ మండలాల్లోని ప్రముఖ దేవాలయాల్లో జరుగుతున్న వివిధ దశల్లో ఉన్న అభివృద్ధి పనులను బుధవారం ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ మేరకు కూటమి శ్రేణులు, నాయకులు కార్యకర్తలు నల్లారి అభిమానులు ఆలయ అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి వాల్మీకిపురం, తరిగొండ ఆలయాలకు రూ.7.23 కోట్లు మంజూరు చేయించారు. వాల్మీకిపురం శ్రీ పట్టాభి రామస్వామి ఆలయంలో నిర్మాణంలో ఉన్న దక్షిణ దిశ రాజగోపురం, కోనేటి వీధిలో శ్రీవారి గరుడ పుష్కరిణి ఇందిరమ్మ కాలనీ వద్ద స్వాగత ఆర్చి తోట వీధి తితిదే కళ్యాణ వేదికపార్వేట మండపం, గుర్రంకొండ మండలం తరిగొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ కోనేరు నిర్మాణ పనులను ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిశీలించి సూచనలు, సలహాలు ఇచ్చారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యతతో కూడిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆలయాల అభివృద్ధి ద్వారా పీలేరు నియోజకవర్గం ఆధ్యాత్మిక కేంద్రంగా మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు. నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

# గంజాయి మత్తుతో బతుకు చిత్తు

### యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి .. జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్



మాదక ద్రవ్యాల నిర్మూలన పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్

పులివెందుల, జూలై 22, ప్రభాతవార్త : గంజాయి వంటి మాదక ద్రవ్యాల బారిన పడితే యువత భవిష్యత్తు అంధకారమవుతుందని వైఎస్సార్ జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ హెచ్చరించారు. బుధవారంకలెక్టర్ చెరుకూరి శ్రీధర్ పులివెందుల పర్యటనలో భాగంగా నిర్వహించిన మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు కలెక్టర్‌ను కలిసి గంజాయి నిర్మూలనకు సంబంధించిన ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల యువతలో మాదక ద్రవ్యాల వినియోగం పెరుగుతుండటం ఆందోళనకరమన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్న యువత చదువు, ఆరోగ్యం, ఉపాధి అవకాశాలను కోల్పోయి తమ జీవితాలను ప్రమాదం లోకి నెట్టుకుంటు న్నారని తెలిపారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల నేరప్రవృత్తి, కుటుంబ కలహాలు, ఆరోగ్య సమస్యలు పెరిగే ప్రమాదం ఉందన్నారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ, వారు మాదక ద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వం, పోలీసు శాఖ, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి చేపడుతున్న అవగాహన కార్యక్రమాలను అభినందిస్తూ, సమాజంలో మంచి మార్పు తీసుకురావడంలో స్వచ్ఛంద సంస్థలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. యువత తెలుసుకోండి.. గంజాయి మత్తుతో బతుకు చిత్తు అవుతుంది. మత్తుకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించుకోండి" అని కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ గ్రామాలు, పాఠశాలలు, కళాశాలల్లో మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి యువతను చైతన్యవంతం చేస్తామని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి దేశాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి షంషుద్దీన్, డీఆర్‌డీఏ పీడీ రాజ్యలక్ష్మి, ఎస్ఎస్ఏ పీడీ అనురాధ, మండల విద్యాశాఖ అధికారులు చంద్రశేఖర్‌రావు, రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పీలేరు ప్రాంత అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

పీలేరు, జూలై 22 ప్రభాతవార్త : ఆగస్టు 1, 2 తేదీలలో పీలేరు పట్టణంలో నిర్వహించనున్న సీపీఐ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను పార్టీ శ్రేణులు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మంగిరి సాంబశివ, పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్. వెంకటేష్ పిలుపునిచ్చారు. బుధవారం కెవి మండలం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పీలేరు నియోజకవర్గ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న అభివృద్ధి పనులు నత్తనడకన సాగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. పీలేరు పట్టణంలో కొనసాగుతున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలస్యంతో ప్రజలు, వ్యాపారులు, విద్యార్థులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పీలేరు నియోజకవర్గంలో పారిశ్రామిక అభివృద్ధి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, నూతన పరిశ్రమలు లేకపోవడంతో యువత ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక వనరులకు అనుగుణంగా పరిశ్రమలను ఏర్పాటు చేసి యువతకు శాశ్వత ఉపాధి కల్పించాలని, వలసలను అరికట్టేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు కష్టపడి పండించిన వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ చేసుకునేందుకు సరిపడా గిడ్డంగులు లేక తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహ రించాలని, లేకపోతే ప్రజలను సమీకరించి సీపీఐ ఆధ్వర్యంలో విస్తృత ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే వరకు సీపీఐ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యురాలు పెద్దిరెడ్డి కవిత రెడ్డి , దామోదర, సాలమ్మ, రాజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయల సాగులో రైతులు అప్రమత్తంగా ఉండాలి

### వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనే నివారణ చర్యలపై కేవీకే శాస్త్రవేత్తల అవగాహన



మైదుకూరు, జూలై 22, ప్రభాతవార్త: వాతావరణ మార్పుల నేపథ్యంలో ఎల్ నినో ప్రభావం కారణంగా ఏర్పడే వర్షాభావ పరిస్థితులను రైతులు సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలని కడప జిల్లా మైదుకూరు మండలం వనిపెంట కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) శాస్త్రవేత్తలు సూచించారు. మైదుకూరు మండలంలోని జీవి సత్రం ఏరియా గాంధీ నగరం గ్రామంలో కాయగూరల సాగు చేస్తున్న రైతుల పొలాలను కేవీకే సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి డాక్టర్ ఎం. బాలకృష్ణ, ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్. ఫిరోజ్ హుస్సేన్, విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్. శ్రీవిద్యారాణి సందర్శించి పంటల పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి ఎల్ నినో ప్రభావంతో ఎదురయ్యే సమస్యలు, వాటి నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. శాస్త్రవేత్తలు మాట్లాడుతూ వర్షాభావం కారణంగా నీటి ఎద్దడి, పోషక లోపాలు, మొక్కలు ఎండిపోవడం, దిగుబడి తగ్గడం వంటి సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ పరిస్థితుల్లో నీటిని పొదుపుగా వినియోగించే బిందు సేద్యం (డ్రిప్ ఇరిగేషన్) విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. ముఖ్యంగా పంటల్లో పూత, పిందే, కాయ ఏర్పడే దశల్లో తగినంత నీటిని అందించడం అత్యంత కీలకమని వివరించారు. అలాగే మొక్కల చుట్టూ అచ్చాదానం (మల్చింగ్) ఏర్పాటు చేయడం ద్వారా నేలలో తేమ ఎక్కువకాలం నిల్వ ఉండటంతో పాటు నీటి వృథా తగ్గి, కలుపు మొక్కల పెరుగుదల నియంత్రణలో ఉండి, పంట ఆరోగ్యంగా ఎదిగి అధిక దిగుబడి సాధించవచ్చని తెలిపారు. మిరప పంటలో జిగురు అట్టల (స్టిక్కీ ట్రాప్స్) వినియోగం, వేపనూనె పిచికారీ, సమగ్ర సస్యరక్షణ (ఐపీఎం), పోషక యాజమాన్య పద్ధతులపై రైతులకు వివరించారు. బీరకాయ, కాకరకాయ పంటల్లో వచ్చే రసం పీల్చే పురుగుల నివారణకు అనుసరించాల్సిన శాస్త్రీయ విధానాలను కూడా తెలియజేశారు. రానున్న రోజుల్లో వర్షాభావ పరిస్థితులు మరింత తీవ్రం అయ్యే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న పంట బీమా పథకాలను తప్పనిసరిగా వినియోగించుకోవాలని శాస్త్రవేత్తలు సూచించారు. ఎల్ నినో ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కోవాలంటే శాస్త్రీయ సాగు పద్ధతులు, నీటి నిర్వహణ, సమగ్ర పంట సంరక్షణ చర్యలు పాటించడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని రైతులకు వివరించారు.

# టిబి ముక్త్ భారత్ అభియాన్ పై అవగాహన కార్యక్రమం



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న వైద్యాధికారులు

పీలేరు, జూలై 22, ప్రభాతవార్త: దగ్గు మాత్రమే టి. బి (క్షయ)వ్యాధి లక్షణం కాదని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి ఆదేశాల మేరకు, జిల్లా టి. బి. అధికారి డాక్టర్ రాధిక పర్యవేక్షణలో టి. బి. ముక్త్ భారత్ అభియాన్(2.0) 100రోజుల కార్యక్రమం లో భాగంగా మండలంలోని పత్తిగడ లోని ఐ.టి.బి.పిలో టి.బి. ముక్త్ భారత్ 2.0లో భాగంగా సైనికులకు అవగాహనా సదస్సు మరియు టి.బి. వ్యాధి పైన స్క్రీనింగ్ డాక్టర్ శభానా అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. వలనరబుల్ గ్రూప్ లో భాగంగా కాంగ్రిగేట్ సెట్టింగ్ లో సైనికులకు ఎక్సరేలు తీయడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మాట్లాడుచు దగ్గు ఒక్కటి మాత్రమే టి. బి వ్యాధి లక్షణం కాదని రోజూ సాయంత్రం వేళ జ్వరం రావడం, గల్ల తో కూడిన దగ్గు, ఒక్కోసారి గల్ల లో రక్తం కనపడుట, అలసట, నీరసం, రాత్రి వేళ చమటలు పట్టుట, బరువు తగ్గుతాఉండటం, ఛాతిలో నొప్పి, ఆకలి లేక పోవడం, సారీరక ఆరోగ్యములో ఆకస్మిక మార్పు, ఏదైనా శరీర భాగంలో గుల్లలు, వాపు రావడం, గతం లో ఏవైనా ఆరోగ్య సమస్యలు ఇవన్నీటిలో ఏవి కనిపించినా క్షయ వ్యాధి అని అనుమానించి దగ్గర లోని ప్రభుత్వ అస్పటల్ లో గల్ల పరీక్షలు, ఛాతి ఎక్సరే తీయించుకోవాలి. ఇప్పుడు టి. బి. ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా సైనికులకు కాంగ్రిగేట్ సెట్టింగ్ లో భాగంగా హ్యాండ్ హోల్డ్ ఎక్సరేలు (ఛాతి ఎక్సరే) తీయడం జరిగింది. 82 మందికి ఎక్సరేలు తీయడం జరిగింది. కావున టి. బి. వ్యాధి నిర్ధారణ కొరకు చేసే ప్రతీ పరీక్షలు పూర్తిగా ఉచితంగా అన్నీ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో చేస్తారు. ఈ కార్యక్రమం లో ఐ. టి. బి. పి. హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్ షబానా, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, డి.పి.సి. చెన్నారెడ్డి, ఆరోగ్య పర్యవేక్షకులు సుధాకర్, టి. బి. పర్యవేక్షకులు నాగిరెడ్డి, సి. హెచ్. ఓ.ఎమ్. ఎల్.హెచ్.పిలు సైరా బాను, చంద్రప్రియ ,ఏ. ఎన్. ఎమ్.అమ్మాజీ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ దేవత శ్రీ దుర్గలమ్మకు బోనాలు, దీపాలు సమర్పించిన గ్రామస్థులు



రామసముద్రం జూలై 22 ప్రభాతవార్త అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల కేంద్రంలోని బి సి కాలనీ వద్ద కొలువైన గ్రామదేవత శ్రీ దుర్గలమ్మ భక్తి శ్రద్దలతో బోనాలు, దీపాలు మోసి బిసి కాలనీ, వాల్మీకి వీధి, దాసార్లపల్లి గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని గ్రామాన్ని విద్యుత్ దీపాలంకరణ పచ్చని తోరణాలతో ముస్తాబు చేశారు, మంగళవారం రాత్రి ప్రారంభమైన దీపోత్సవం ఉత్సవాలు తెల్లవారి జామున 5 6గంటలకు గ్రామస్థులు శాస్త్రోక్తంగా బలి చాట నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి మహిళలు పెద్ద ఎత్తున శ్రీదుర్గలమ్మ ఆలయానికి చేరుకుని కాయ, కర్పూరం, దీపాలర్పించి గ్రామాన్ని చల్లగా చూడాలంటూ ప్రార్తించారు. ఈ దీపోత్సవం లో డ్రమ్స్ వాయిద్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకలు తిలకించడానికి గ్రామస్థులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, కర్ణాటక, నుండి బంధువులు భారీగా హాజరై ఉత్సహాలను తిలకించారు . ఉత్సవాలు సందర్భంగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్సై హృషికేశవ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు.

## పుట్టగొడుగుల పెంపకం పై 25 మందికి శిక్షణ



రామాపురం జూలై 22 ప్రభాతవార్త: మండలంలోని 25 మందికి కెనరా బ్యాంక్ ఆర్ఇఎస్‌టిఐ వారి సహకారంతో రైతు సేవా సంస్థ ఆధ్వర్యంలో నాబార్డ్ శివ ఎఫ్‌పిఓ ద్వారా పుట్టగొడుగుల శిక్షణ కార్యక్రమం కడపలో జరుగుతున్నది అని రైతు సేవ అడ్మినిస్ట్రేటర్ మాధవి రెడ్డి తెలియజేశారు. పది రోజులు పాటు జరుగుతున్న ఈ శిక్షణ కార్యక్ర మంలో 90 నుండి 100శాతం మహిళలు హాజరయ్యారని వారికి శిక్షణ మీద ఉన్న ఆసక్తి అలాగే యువత కూడా ఆసక్తి చూపడాన్ని ఆమె అభినందించారు. వీరిలో గర్భిణీ స్త్రీలు కూడా ఉండటం విశేషం అని 7 8 9 రోజుల్లో శిక్షణలో భాగంగా పకృతి వ్యవసాయ రైతు జాతీయ అవార్డు గ్రహీత శ్రీనాథ్ రెడ్డి ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో మూడు రోజులు ప్రాక్టికల్స్ కూడా నిర్వహించారు ఈ నిర్వహణలో ప్రకృతి వ్యవసాయం యొక్క అనుభవాలను కూడా పేరుతో పంచుకున్నారు 10వ రోజు శిక్షణను కడప నందు నిర్వహించి ఉత్తీర్ణులైన 24మందికి శిక్షణ ధ్రువపత్రాలు నాబార్డ్ డీడీఎం విజయ్ విహారి ఆర్ఇఎస్‌టిఐ జిల్లా అధికారి హరి సమక్షంలో ఈ ధ్రువపత్రాలు మంజూరు చేసినట్లు ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో కోఆర్డినేటర్ సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికీ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేరవేయాలి

### విస్తృత స్థాయి సమావేశం లో 'డోర్ టు డోర్ క్యాంపె యిన్'పై చర్చలో బిటెక్



డోర్ టు డోర్ క్యాంపెయిన్' పై సూచనలు చేస్తున్న బిటెక్ రవి

పులివెందుల టౌన్, జూలై 22 , ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేసే లక్ష్యంతో చేపట్టిన 'డోర్ టు డోర్ క్యాంపెయిన్' ను విజయవంతం చేయాలని పులివెందుల టీడీపీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పులివెందుల టీడీపీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన పులివెందుల నియోజకవర్గ టీడీపీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. సమావేశానికి నియోజకవర్గ పరిశీలకుడు సామకోటి ఆదినారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ప్రజలతో నేరుగా మమేకమై, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. 'డోర్ టు డోర్ క్యాంపెయిన్' ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. సమావేశంలో ఆయా మండలాల ఇన్‌చార్జ్‌లు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బద్వేలులో టిడిపిలోకి 100 కుటుంబాల చేరిక



బద్వేలు అర్బన్, జూలై 22, ప్రభాతవార్త బద్వేలు నియోజకవర్గంలో వైసీపీకి చెందిన బద్వేలు నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షుడు బుర్రి రాజా యాదవ్ తన అనుచరులతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు. బద్వేలు పట్టణంలోని విద్యానగర్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్, బద్వేలు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బుర్రి రాజా యాదవ్‌తో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 100 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పెద్ద సంఖ్యలో ప్రజలు టీడీపీ వైపు వస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే పార్టీ తెలుగుదేశమేనని, ప్రజల సంక్షేమం, అభివృద్ధే తమ లక్ష్యమని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయని, అదే కారణంగా అన్ని వర్గాల ప్రజలు టీడీపీలో చేరుతున్నారని సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, యాదవ సంఘ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతనంగా పార్టీలో చేరిన వారికి అభినందనలు తెలిపారు.

# ముగ్గురు పేకాట రాయుళ్లు అరెస్ట్



గాలివీడు, జూలై 22: ప్రభాత వార్త. మండలం లోని గోరాన్‌చెరువు గ్రామం పెద్దపల్లి తూర్పు దిశలోని చికి చెట్ల వద్ద డబ్బులు పణంగా పెట్టి జూదం ఆడుతున్న ముగ్గురిని గాలివీడు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. మంగతాయి జూదం ఆడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.8,150 నగదు, మూడు మోటార్ సైకిళ్లు, రెండు సెల్‌ఫోన్లు, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై గాలివీడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## రాహుల్ గాంధీపై పోలీసుల దురుసు వైఖరిని ఖండిస్తున్నాం

### ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమృత్ తేజ



పీలేరు, జూలై 22 ప్రభాతవార్త: ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేతో పాటు కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు, యువతపై పోలీసులు వ్యవహరించిన తీరును నిరసిస్తూ బుధవారం పీలేరు అంబేద్కర్ సర్కిల్‌లో ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమృత్ తేజ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల తరపున ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులను బలవంతంగా అడ్డుకోవడం, వారిపై పోలీసు బలగాలను ప్రయోగించడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని అన్నారు. నిన్న జరిగిన నిరసనలో రాహుల్ గాంధీపై పోలీసులు దురుసుగా వ్యవహరించడం వల్ల ఆయనకు గాయాలు కావడం దేశ ప్రజలను కలచివేసిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు ఈ అంశాలపై స్పందించకుండా బీజేపీకి కొమ్ముకాస్తున్నాయని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని అణచివేసే ప్రతి చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని, విద్యార్థుల హక్కులు, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం ఎన్ఎస్‌యుఐ పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు సాయి సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విజయమ్మ నివాసానికి బారీగా చేరుకున్న నాయకులు, కార్యకర్తలు



బద్వేలు, జూలై 22, ప్రభాత వార్త ఇటీవల కాలంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఫారిన్ టూర్ కు వెళ్లి బుధవారం బద్వేల్ లోని ఆమె నివాసానికి చేరుకుంది. ఈ విషయం తెలుసుకున్న అభిమానులు భారీ సంఖ్యలో ఆమె ఇంటికి తరలివచ్చారు. ఉదయం నుంచే వివిధ మండలాలు, గ్రామాల నుంచి వచ్చిన నాయకులు, పార్టీ కార్యకర్తలు, అనుచరులతో విజయమ్మ నివాసం సందడిగా మారింది. ఈ సందర్భంగా విజయమ్మ, రితీష్ రెడ్డి పలువురు నాయకులు, కార్యకర్తలతో విడివిడిగా సమావేశమై వారి అభిప్రాయాలు, స్థానిక పరిస్థితులు, పార్టీ బలోపేతానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. గ్రామాల వారీగా పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై కార్యకర్తలకు పలు సూచనలు చేసినట్లు సమాచారం. విజయమ్మను కలిసేందుకు వచ్చిన నాయకులు, కార్యకర్తలు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.


**ఇంటి పేరు మార్పు**

రబ్బా రాజేష్ (పాత పేరు) తండ్రి రబ్బా ప్రకాష్ D/no: 4/1126/3 చౌడేశ్వరి నగర్, ప్రొద్దుటూరు టౌన్, వైఎస్ఆర్ కడప (జిల్లా) ఏపీ., నా యొక్క ఇంటి పేరు (సర్ నేమ్) మడక రాజేష్ (కొత్తది సర్ నేమ్) గా మార్చుకోబడినది అందరు గమనించగలరు.

# విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయడం తగదు

**వేంపల్లె జూలై 22 ప్రభాతవార్త**

నీట్ పరీక్షకు సంబంధించిన అంశంపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆందోళనలు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైనవని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ మేరకు వేంపల్లెలో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు తమ కృషి, ప్రతిభ ఆధారంగా వైద్య విద్యలో ప్రవేశాలు పొందేందుకు నీట్ ఒక పారదర్శకమైన, ఏకీకృత విధానంగా కొనసాగుతోందన్నారు. పరీక్ష నిర్వహణలో ఎక్కడైనా అవకతవకలు జరిగినట్లు తేలితే, కేంద్ర ప్రభుత్వం వాటిని ఏమాత్రం ఉపేక్షించదని ఇప్పటికే స్పష్టం చేసిందని చెప్పారు. తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, పరీక్షా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు చేపడుతోందన్నారు. ప్రతిపక్షాలు విద్యార్థుల సమస్యలను పరిష్కరించే దిశగా సూచనలు చేయకుండా, వారి భవిష్యత్తుపై అనవసర భయాందోళనలు సృష్టించడం బాధ్యతారాహిత్యమైన రాజకీయ ధోరణి. విద్యార్థులు, తల్లిదండ్రుల్లో గందరగోళం కలిగించే ప్రకటనలను మానుకోవాలని బీజేపీ కోరుతున్నట్లు చెప్పారు.ప్రధాన ప్రతిపక్ష నేతగా పార్లమెంట్ లో చర్చలు జరక్కుండా అడ్డుకుంటూ మరో పక్క ప్రధాని కార్యాలయం ఎదుట అదే పార్లమెంట్ లో చర్చలు కావాలంటూ ధర్నాలు చేయడం సిగ్గుచేటన్నారు. ఉద్యమం ముసుగులో దేశ విద్రోహ శక్తులు రెచ్చిపోతున్నాయని చెప్పారు. భారతీయ జనతా పార్టీ విద్యార్థుల ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తుంది. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం, న్యాయబద్ధతను మరింత బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబోయిన రవియాదవ్ ఎస్సీ మోర్చా సీనియర్ నాయకుడు ముద్ది శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# భూముల కౌలు వేలం పాటలు..

**బ్రహ్మంగారిమఠం జూలై 22 ప్రభాతవార్త**

మండలంలోని జగన్మాత శ్రీ ఈశ్వరీదేవి మఠానికి చెందిన 8.49 ఎకరాల వ్యవసాయ భూములను గురువారం బహిరంగ కౌలు వేలం పాట ద్వారా కౌలుకు ఇచ్చారు. ఈ వేలంపాట ద్వారా మఠానికి రూ.49,500 ఆదాయం సమకూరింది. గతంలో ఇదే భూముల ద్వారా రూ.37,500 ఆదాయం లభించగా, ఈసారి 12,000 వేల రూపాయలు అదనపు ఆదాయం వచ్చినట్లు ఈశ్వరి దేవి మఠం కార్యనిర్వహణాధికారి బివి జగన్మోహన్ రెడ్డి తెలిపారు. దేవాదాయశాఖ రాజంపేట తనిఖీ అధికారి జనార్ధన్ ప్రత్యేక పర్యవేక్షణలో ఈ బహిరంగ వేలంపాట పారదర్శకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మఠాధిపతి తమ్ముడు సంపత్ కుమార్,కౌలుదారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



# జిల్లెల్లలో పొలం పిలుస్తుంది



**దువ్వూరు, జూలై 22, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామంలో మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వేరుశనగ, జొన్న, మినుము పంటను పరిశీలించి రైతులకు సూచనలు అందజేశారు. అనంతరం రైతులతో ఆయన మాట్లాడుతూ రైతులు రసాయనిక ఎరువులను ఎక్కువగా వినియోగిస్తున్నారని అవసరమైన మోతాదు మేరకే ఎరువులు వినియోగించుకోవాలన్నారు. ఎక్కువగా రసాయనిక ఎరువులు వినియోగిస్తే పొలంలో పోషక విలువలు తగ్గిపోతాయని, కొన్ని సంవత్సరాల తర్వాత భూమిలో పోషక విలువలు ఉండవని అప్పుడు పంటలు పండే అవకాశాలు తక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. రైతులందరూ ఆరుతడి పంటలు సాగు చేసుకునేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. తక్కువ నీటితో పంట పండే అవకాశం ఉన్న పంటలు సాగు చేసుకోవాలన్నారు. అలాగే డిఏపి, యూరియా ఎరువులను యాప్ ద్వారా పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు ప్రదీప్, రైతులు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీ అరెస్టు హేయమైన చర్య

## కాంగ్రెస్ నాయకులు రెడ్డిసాహెబ్

**మదనపల్లె, జులై 22 ప్రభాతవార్త :**



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

కాంగ్రెస్ అగ్రనేత, లోకసభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేయడం హేయమైన చర్య అని జిల్లా కాంగ్రెస్‌పార్టీ, మదనపల్లె సీనియర్ నాయకులు రెడ్డిసాహెబ్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఇందిరానగర్‌లో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నీట్ పేపర్ లీక్‌లకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను కోరుతూ విద్యార్థులు చేస్తున్న పోరాటానికి కాంగ్రెస్‌పార్టీ మద్దతు ఇవ్వడం తప్పా అని ప్రశ్నించారు. నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలకు సంబంధించి విద్యార్థులు పార్లమెంటు వద్ద నిరసనలు చేస్తుంటే లాఠీచార్జీ చేయడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. వారికి సంఘీభావంగా ప్రధాని ఇంటివద్ద రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ ఎంపిలు, ఇండియా కూటమి పక్షాలు నిరసనలు వ్యక్తం చేస్తే సహించలేక వారిని అక్రమంగా అరెస్టు చేయడం ప్రజల హక్కులను హరించడమే అన్నారు. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసనలు తెలిపే హక్కును రాజ్యాంగంలో ప్రతి పౌరునికి కల్పించిందన్నారు. కేంద్ర విద్యాశాఖామంత్రి నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మీనాకుమారి, నాయకులు శరత్‌కుమార్‌రెడ్డి, ఈశ్వరయ్య, మహబూబ్‌ఫీర్, మహమ్మద్‌అలీ, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# జీఓనెంబర్ 396ను ఉపసంహరించుకోవాలి

**మదనపల్లె, జులై 22 ప్రభాతవార్త :**

ప్రభుత్వం డాక్యుమెంటు రైటర్ల జీవనోపాధిని దెబ్బతీసేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన జిఓనెంబర్ 396ను వెంటనే రద్దు చేయాలని వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ తెలిపారు. బుధవారం పట్టణంలోని సబ్‌రిజిష్టార్ కార్యాలయం ముందు డాక్యుమెంటు రైటర్లు చేపడుతున్న పెన్‌డౌన్ సమ్మెకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా నిస్సార్‌అహ్మద్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయంతో వేలాది మంది డాక్యుమెంటు రైటర్ల జీవనోపాది దెబ్బతింటుందన్నారు. రిజిస్ట్రేషన్ సేవల్లో మార్పులు తీసుకురావాలనుకుంటే సంబంధిత వర్గాలతో చర్చించి వారి అభిప్రాయలను పరిగణలోకి తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రజల ఆస్తుల హక్కులపై ప్రైవేటు పెత్తనం తగదని, అన్నింటికి పిపిపి అనే మంత్రాన్ని జపిస్తున్న ఈ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. డాక్యుమెంటు రైటర్లు సంఘం అధ్యక్షులు గుణశేఖర్, మున్సిపల్ మాజీ ఛైర్మెన్‌లు షమీంఅస్లాం, మనూజా, ఫోరం రాష్ట్ర కార్యదర్శి విఎస్.రెడ్డిలు మాట్లాడుతూ ప్రజలకు సేవలు అందించాలన్న పేరుతో సాంప్రదాయ వృత్తులను దెబ్బతీసే విధానాలను ప్రభుత్వం అమలు చేయడం సమంజసం కాదన్నారు. వైకాపా కార్మికులు, ఉద్యోగులు, చిన్న వ్యాపారులు, సాంప్రదాయ వృత్తిదారుల పక్షాన నిలస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నాగమునేంద్ర, కార్యదర్శి నందా, రెడ్డప్పయాదవ్,సాయిశేఖర్‌రెడ్డి, నాగమునింద్ర, మురళి, రమేష్, నవీన్, బయ్యారెడ్డి, మల్లికార్జునరెడ్డి, సాంబశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దీక్షలో సంఘీభావం తెలుసుతున్న దృశ్యం

# స్మార్ట్ కిచెన్ పరిధిలోకి ప్రతి ప్రభుత్వ పాఠశాల

**పులివెందుల, జూలై 22 , ప్రభాతవార్త :**

ప్రతి ప్రభుత్వ పాఠశాలను దశలవారీగా స్మార్ట్ కిచెన్ పరిధిలోకి తీసుకువచ్చి, సెంట్రల్ కిచెన్‌ల ద్వారా విద్యార్థులకు ప్రతిరోజూ పరిశుభ్రమైన, నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించేందుకు చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ తెలిపారు. బుధవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనాన్ని పరిశీలించి, భోజనం రుచిగా ఉందా? సకాలంలో అందుతున్నదా? అనే విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగిరెడ్డిని కలిసి పాఠశాలలోని విద్యార్థుల సంఖ్య, పదో తరగతి విద్యార్థుల వివరాలు, పాఠశాలకు అవసరమైన మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత ఏడాది జిల్లాలోని ఐదు మండలాల్లో రెండు స్మార్ట్ కిచెన్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 20 స్మార్ట్ కిచెన్‌లు ఏర్పాటు చేయగా, మరో 13 స్మార్ట్ కిచెన్‌లను కూడా ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. పులివెందుల మండలంలో గత పది రోజులుగా స్మార్ట్ కిచెన్ వ్యవస్థను స్థిరీకరణ దశలోకి తీసుకువచ్చామని, స్మార్ట్ కిచెన్ ద్వారా సుమారు 4 వేల మంది విద్యార్థులకు భోజనం అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభావంతు లైన ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులకు పాఠశాల దుస్తులు, షూస్, పుస్తకాలు, రుచికరమైన మధ్యాహ్న భోజనం వంటి అనేక సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. కాగా, మధ్యాహ్న భోజనంలో అందిస్తున్న గుడ్లు చిన్న పరిమాణంలో ఉన్నాయంటూ కొందరు పాత్రికేయులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్ సమస్య తమ దృష్టికి వచ్చిందని, సంబంధిత అధికారుల నుంచి నివేదిక కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులివెందుల ఆర్డీవో చిన్నయ్య, మున్సిపల్ కమిషనర్ శివ తనూజ, ఎంఈఓ-1 రామ్మోహన్ నాయుడు, మున్సిపల్ ఆర్వో మునికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# జలధారలో ప్రజాధనం దుర్వినియోగం

## బహుజన యువసేన నాయకులు పునిత్



ఈఈకి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

**మదనపల్లె, జులై 22 ప్రభాతవార్త :**

జలధార పథకం అమలులో తీవ్ర లోపాలు, ప్రజాధనం దుర్వినియోగం అయిందని బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షులు పునిత్ తెలిపారు. బుధవారం జలధార పథకం లోపాలపై ఇరిగేషన్‌శాఖ ఈఈకి బహుజన యువసేన నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా పునిత్ మాట్లాడుతూ చెరువులు, కుంటలు, ఫీడర్ కాలువలు, సహజనీటి ప్రవాహ మార్గాల్లో విస్తృతంగా ఆక్రమణలు ఉన్నప్పటికి వాటిని తొలగించకుండా కేవలం ఖాళీ ప్రదేశాల్లో మాత్రమే మొక్కుబడిగా తవ్వకాలు జరుపుతున్నారని వివరించారు. రెవెన్యూ, సర్వే, ఇరిగేషన్‌శాఖల ఆధ్వర్యంలో సంయుక్త సర్వే నిర్వహించకుండా ఎఫ్‌టిఎల్ హద్దులను గుర్తించకుండా చేపడుతున్న ఈ పనుల వల్ల చెరువుల నీటి నిల్వ సామర్థ్యం పెరగదని, ఫలితంగా కోట్లాదిరుపాయల ప్రజాధనం దుర్వినియోగం అవుతుందన్నారు. చెరువులు, వాగుల ఆక్రమణలు తొలగించిన తరువాతే నాణ్యత ప్రమాణాలతో జలధార పనులను చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజాధనం దుర్వినియోగం అయ్యేలా చేపడుతున్న పనులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# చేనేత క్లస్టర్‌ను పరిశీలించిన జాయింట్ కలెక్టర్



**సిద్ధవటం, జూలై 23 ప్రభాతవార్త**

మండలం మాధవరం1 గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్.కె.ఆర్ నగర్‌లో ఉన్న మాధవరం చేనేత క్లస్టర్‌ను బుధవారం జాయింట్ కలెక్టర్ మిధీ మీన పరిశీలించారు. క్లస్టర్‌లో ప్రస్తుతం జరుగుతున్న కార్యకలాపాలు, చేనేత కార్మికులకు కల్పిస్తున్న ఉపాధి అవకాశాలపై గుత్తేదారు శ్రీకాంత్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చేనేత సహకార సంఘాల ప్రతినిధులు, కార్మికులతో సమావేశమైన జాయింట్ కలెక్టర్, వారి సమస్యలు, సూచనలు తెలుసుకున్నారు. గ్రామస్థులు మాధవరం క్లస్టర్‌ను హ్యాండ్లూమ్ టెక్స్టైల్ పార్క్‌గా అభివృద్ధి చేసి స్థానిక చేనేత కార్మికులకు స్థిరమైన ఉపాధి కల్పించాలని కోరారు. అలాగే క్లస్టర్ స్థలాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేసి, అర్హులైన కార్మికులకు లీజు కేటాయించి అభివృద్ధి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ శ్మశానవాటిక ఆక్రమణకు గురైందని, పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన జాయింట్ కలెక్టర్ అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుని న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కడప చేనేత జౌళి శాఖ ఏడీ ఎస్. అహ్మద్ మొహిద్దీన్, డెవలప్‌మెంట్ ఆఫీసర్ శేషగిరిరావు, చేనేత సహకార సంఘాల నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# జేపీసీకో చైర్మన్‌గా కంబగిరి

**ప్రొద్దుటూరు అర్బన్ జూలై 22 ప్రభాతవార్త**




ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి ప్రొద్దుటూరు తాలూకా కో చైర్మన్‌గా నీలం కంబగిరి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జేపీసీ చైర్మన్ రామసుబ్బయ్య యాదవ్ తెలియజేశారు. మంగళవారం సాయంత్రం ఎన్జీవో హోమ్ లో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా జేపీసీ సెక్రటరీ జనరల్ పాలెం మహేష్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పాలెం మహేష్ బాబు, రామసుబ్బయ్య యాదవ్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో జేపీసీ కీలకమైన పాత్ర పోషిస్తున్నదని, సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న అనేక సమస్యల పరిష్కారానికి ఐక్య ఉద్యమాలు దోహదపడతాయని తెలిపారు. రాబోయే రోజుల్లో పిఆర్సి కమిటీతో పాటు మధ్యంతర భృతి, ఉపాధ్యాయులకు గుదిబండగా మారిన టెట్ నుండి మినహాయింపును, పెన్షనర్లకు అడిషనల్ క్వాంటం పెన్షన్ సాధించుకోవడానికి ఏపీ జేపీసీ భవిష్యత్ కార్యాచరణతో ముందుకు వెళుతున్నదని తెలిపారు. జేపీసీ చేపట్టబోయే కార్యక్రమాలలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొని గళాన్ని వినిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు సివి రమణ,ఎస్ ఫయాజుద్దీన్, శశికిరణ్ ఎన్జీవో నాయకులు మధు తదితరులు పాల్గొన్నారు.

# టిప్పర్ ఢీ కొట్టి ఇద్దరు దుర్మరణం

**సుండుపల్లి, జూలై 22, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని మడితాడు గ్రామం ఉప్పరపల్లి చెన్నకేశవ స్వామి ఆలయం సమీపంలో సుండుపల్లి రాజంపేట ప్రధాన రహదారిలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకొంది ఇసుక టిప్పర్ ఢీకొట్టి ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలుకోల్పోవడం జరిగింది. వివరాల్లోకెళితే చిన్న గొల్లపల్లి గ్రామానికి చెందిన అబ్బన్న గారి జయరామ, రెడ్డి చర్ల రవీంద్ర ఇరువురు జీవనోపాధి కోసం చిన్న గొల్లపల్లి నుండి సుండుపల్లె జీవాల సంతకు వెళ్తుండగా వెనుక నుంచి ఇసుకలోడుతో అతివేగంగా వచ్చిన అక్రమ ఇసుక టిప్పర్ ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టడంతో ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మండల పరిధిలో గత కాలం నుంచి ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు గానీ ప్రభుత్వము గానీ పట్టించుకోవడంలేదని ఇలాంటి ఘోరాలు ఎన్నో జరుగుతున్నాయని మండల ప్రజలు మాట్లాడుకుంటున్నారు. ప్రభుత్వం వారు అధికారులు ఇప్పటికైనా మేల్కొని ఇసుక అక్రమ రవాణాను అరికట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలనియు, ప్రమాదాలు జరగకుండ డుబుల్ రోడ్డు పనులు చేపట్టాలని పలువురు వక్తలు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# నలుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్

**పీలేరు, జూలై 22 ప్రభాతవార్త:**

నలుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.18,580 నగదు. స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ లోకేష్ అన్నారు. బుధవారం మండలంలోని గూడరేవుపల్లె పంచాయతీ రామనాయక్ ఆడుతున్నట్లు అందిన సమాచారంతో పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో తాండా సమీపంలో పేకాట నగదుతోపాటు ఐదు సెల్‌ఫోన్లు. ఒక ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

# ప్రజలకు సత్వర సేవలు అందించాలి



రెవెన్యూ అధికారులతో మాట్లాడుతున్న దృశ్యం

**పీలేరు కేవీపల్లె, జూలై 22 ప్రభాతవార్త:**

మండలంలో రెవెన్యూ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మ అన్నారు. బుధవారం కేవీపల్లె తహశీల్దార్ కార్యాలయాన్ని జేసీ సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక అధికారులకు, సిబ్బందికి పలు ఆదేశాలు జారీ చేశారు. సమస్యలపై కార్యాలయానికి వచ్చే రైతులు, ప్రజలను పదే పదే తిప్పుకోకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యాలయం ప్రాంగణంలో మొక్కలు నాటాలని సూచించారు. మండలంలో మోటుపల్లెవాండ్లపల్లె సమీపంలో బాణాసంచా తయారీ కేంద్రం ఏర్పాటుకు దరాఖాస్తు ఉండడంతో సంబంధిత స్థలాన్ని జేసీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నరేంద్రకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్యకు ఘన నివాళి

**కడప జూలై 22 ప్రభాతవార్త**

జాతీయ పతాక రూపకర్త మన తెలుగు రాష్ట్రానికి చెందిన పింగళి వెంకయ్యకు కేఎల్ఎం మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఘన నివాళి అర్పించింది. స్వాతంత్ర సమరయోధుడు,గాంధేయ వాది,పింగళి వెంకయ్య అనిప్రిన్సిపాల్ డా.రత్నమ్మ తెలిపారు. బ్రిటిషర్ల పతాకానికి గౌరవ వందనం చేయడం అవమానంగా భావించి జాతిపిత మహాత్మా గాంధీ అనుమతితో త్రివర్ణ పతకాన్ని రూపొందించిజాతికి అంకితం చేసి22 జూలై,1947 తేదీని స్మరించుకోవడం ముదావహం అని జాన్ దేవానంద్ అన్నారు.ప్రభావతి మాట్లాడుతూ పింగళి వెంకయ్యకు రావాల్సిపేరు ప్రఖ్యాతులు రావకపోవడం పై నిరాశ వ్యక్తం చేశారు.వెంకట రమణ మాట్లాడుతూమన జాతీయ జెండా మూడు రంగుల గురించి చెబుతూ కాషాయం త్యాగానికి,తెలుపు శాంతికి,ఆకుపచ్చ అభివృద్ధికి చిహ్నం అని తెలిపారు.పలువురు విద్యార్థినులు ఈ సందర్భంగా మాట్లాడారు. ఆ తర్వాత జాతీయ పతాకం చేతబట్టి దేశ అభివృద్ధికి పునరంకితం అవుతాం అం టూ ప్రతిజ్ఞచేశారు.పింగళి వెంకయ్య మన తెలుగు వారు కావడం మనకు గర్వ కారణం అనితెలిపారు.కరెస్పాండెంట్ రాజేశ్వరి,మేనేజింగ్ డైరెక్టర్ డా.కే.చంద్ర ఓబుల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రత్నమ్మ నిర్వాహకుల్ని అభినందిస్తూ, విద్యార్థినులు దేశ భక్తి కలిగి ఉండడం ముఖ్యం అని తెలిపారు. జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది.



# జాతీయ స్థాయి చిత్రలేఖన పోటీల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ఘన విజయం

**వేంపల్లె జూలై 22 ప్రభాతవార్త**

భారతదేశ సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిష్ఠాత్మక జాతీయ చిత్రలేఖన పోటీల్లో వేంపల్లె శ్రీ చైతన్య హైస్కూల్ విద్యార్థులు అసాధారణ ప్రతిభ కనబర్చి పాఠశాలకు, వేంపల్లి పట్టణానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చారు.పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్య సంరక్షణ, ప్రకృతి సంపద పరిరక్షణ అంశాలపై నిర్వహించిన ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా 500 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఎనిమిది జిల్లాల పరిధిలో జరిగిన పోటీల్లో శ్రీ చైతన్య హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రెండు ప్రథమ, ఒక ద్వితీయ బహుమతిని కైవసం చేసుకుని అందరి ప్రశంసలు అందుకున్నారు.పదో తరగతి విద్యార్థిని కె.ఎస్. లక్ష్మీ, తొమ్మిదో తరగతి విద్యార్థిని జి. నిత్య వసంతి ప్రథమ బహుమతులు సాధించగా, ఎనిమిదో తరగతి విద్యార్థి ఎ. జేశ్వంత్ ద్వితీయ బహుమతిని గెలుచుకున్నారు. విజేతలకు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకోరి, ఐఏఎస్ ప్రశంసాపత్రాలు, మెమెంటోలు అందజేసి అభినందించారు.ఈ విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ విజేతలను ఘనంగా అభినందించారు.



# కాలువ పూడిక తీత పనులు ప్రారంభం

**బ్రహ్మంగారిమఠం జూలై 22 ప్రభాతవార్త**

మండలంలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు యర్రంపల్లి మడేరు నుండి గొడ్లవీడు మారుతమ్మ చెరువుకు వెళ్లే కాలువ పూడికతీత పనులను నీటి సంఘం చైర్మన్ లగసాని వీరయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా లగసాని వీరయ్య మాట్లాడుతూ ఈ పూడికతీత పనుల ద్వారా కాలువ నీటి ప్రవాహ సామర్థ్యం గణనీయంగా మెరుగుపడి, సాగునీరు చివరి ఆయకట్టు వరకు సకాలంలో చేరి రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని, రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు లగసాని నాగరాజు, జయరాంరెడ్డి, సుధాకర్, నాగయ్య పాల్గొన్నారు.




# అదృశ్యమైన తల్లి, కుమారుడి గుర్తింపు.

**గాలివీడు . జూలై 22. ప్రభాతవార్త**

మండల కేంద్రంలో నూలివీడు రోడ్డుకు చెందిన ఈశ్వరమ్మ (40), ఆమె కుమారుడు రంజిత్ కుమార్ రెడ్డి (2) జూలై 14న అదృశ్యం కాగా, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు గాలివీడు పోలీసులు 21 వ తేదీ మంగళవారం కేసు నమోదు చేసి గాలింపు చేపట్టారు. పోలీసుల ముమ్మర గాలింపు చర్యలతో కేసు నమోదైన 24 గంటలలోపే కడప జిల్లా వేంపల్లెలో స్థానికుల సమాచారంతో తల్లి, కుమారుడిని సురక్షి తంగా గుర్తించి గాలివీడు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం గాలివీడు ఎస్ఐ నరసింహారెడ్డి వారిని కుటుంబ సభ్యులకు సురక్షితంగా అప్పగించారు. అదృశ్యమైన తల్లి, బిడ్డల ఆచూకీని సత్వరమే కనిపెట్టడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించిన గాలివీడు ఎస్ఐ, పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ప్రత్యేకంగా అభినందించారు.



# ఎంపీడీవో బదిలీ

**దువ్వూరు, జూలై 22, ప్రభాతవార్త:**

స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో వీరబల్లె మండలంలో పనిచేస్తున్న జవహర్ బాబును దువ్వూరు ఎంపీడీవోగా నియమించారు. ఇక్కడ పనిచేస్తున్న సుబ్బారెడ్డిని కడప జిల్లా పరిషత్ కార్యాలయం నందు శిక్షణ కేంద్రం అధికారిగా నియమించినట్లు తెలిసింది. రెండు, మూడు రోజుల్లో కొత్త ఎంపీడీవో బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది.

# వైభవంగా శ్రీలక్ష్మీ నరసింహస్వామి కల్యాణం

**ప్రొద్దుటూరు క్రైం, జూలై 22, ప్రభాతవార్త:**



ఉప్పరపల్లె శ్రీ సద్గురు సమర్థ నారాయణ ఆశ్రమమం మరియు గోశాలలో శ్రీ సద్గురు సమర్థ నారాయణ మహారాజుల వారి 36వ ఆరాధన మహోత్సవాల్లో భాగంగా వల్లీ దేవసేన సమేత సుబ్రమణ్యం స్వామి కల్యాణం మరియు బువారం లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయం శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారికి మహా నారాయణ అభిషేకం మరియు హావనం నిర్వహించారు. భక్తాదులందరూ అన్ని పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# బేటి బచావో బేటి పడావో అవగాహన

**వేంపల్లి జూలై 22 ప్రభాతవార్త**

వేంపల్లి మండలం ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్ డాక్టర్ స్వర్ణలత ఆధ్వర్యంలో భేటీ పడావో బేటి బచావో కార్యక్రమాన్ని స్థానిక ఉర్దూ హై స్కూల్ మరియు సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం నందు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వర్ణ లత మాట్లాడుతూ రక్షణ మరియు సంరక్షణ విద్యా మరియు వారి హక్కుల గురించి అలాగే బాల్య వివాహాల ద్వారా జరిగే అనర్థాల గురించి అవగాహన కల్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకట్రామిరెడ్డి గారు మాట్లాడుతూ తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ సూపర్వైజర్ సుభద్ర మరియు స్కూల్ అధ్యాపకులు మరియు అంగన్వాడీ టీచర్లు బాలిక వసతి గృహ బాధ్యులు పాల్గొనడం జరిగినది .కార్యక్రమాన్ని వేంపల్లి మండల వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతున్నది.



# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**పులివెందుల, జులై 22 , ప్రభాతవార్త :**
స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త స మష్టిగా పనిచేయాలని పులివెందుల టీడీపీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవి పిలుపునిచ్చారు. బుధవారం పులివెందుల టీడీపీ కార్యాలయంలో నిర్వ హించిన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన నాయకులు, కా ర్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధి ష్టానం రూపొందించిన 45 రోజుల కార్యక్రమాన్ని గ్రామస్థాయి నాయకులు బా ధ్యతగా అమలు చేయాలని, ప్రతి ఇంటికి వెళ్లి 'తల్లికి వందనం', పెంచిన పిం ఛన్లు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకోవాలని కో రారు. పార్టీ కోసం కార్యకర్తలు పడుతున్న కష్టాన్ని తాను గుర్తిస్తున్నానని, వారి పట్ల తాను రుణపడి ఉన్నానని ఆయన తెలిపారు. స్థానికంగా నివసించే ఓటర్లే ఎన్నికల్లో సరైన నిర్ణయం తీసుకుంటారని, ఓట్ల నమోదు, తొలగింపు ప్రక్రి యపై పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అక్టోబర్‌లో జరగనున్న స్థానిక ఎన్నికల్లో పులివెందుల మున్సిపాలిటీని కైవసం చేసుకుంటే పదవులు, అధికారం వాటంతట అవే వస్తాయని ఉద్ఘాటించారు. ఉపాధి హామీ పథకం కింద నోటిఫైడ్ పనులతో పాటు గ్రావెల్ రోడ్లకు కూడా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పార్టీ కోసం పనిచేసే క్యాడర్‌కు ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్, కౌన్సిలర్ వంటి పదవులు ఇప్పించి, వారిని గెలిపించుకునే బాధ్యత తనదేనని బిటెక్ రవి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నియోజక వర్గ టీడీపీ నాయకులు, మండల ఇంచార్జి లు,మండల అధ్యక్షులు, గ్రామస్థాయి నా యకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


కార్యకర్తలకు దిశ నిర్దేశం చేస్తున్న బిటెక్ రవి

## భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

**సిద్ధవటం జులై 22 ప్రభాతవార్త**
రైతు భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కడప జాయింట్ కలెక్టర్ మీది మీనా పేర్కొన్నారు మండల కేంద్రమైన సిద్ధవటం తాసిల్దార్ కా ర్యాలయంలో బుధవారం, లింగంపల్లి, మూలపల్లి, నేకనా పురం రైతుల పట్టా దారు భూముల రీ సర్వేపై సమీక్ష సమావేశం నిర్వహించి వివరాలు సేకరిం చారు రైతుల భూ సమస్యలపై పరిష్కారం చేయాలని కడప జాయింట్ కలెక్టర్ ఆదేశించారు ఉద్దిమడుగు ప్రాజెక్ట్ పరిధిలోని రైతుల సమస్యలు పరిష్కారం చేయాలని తెలిపారు అనంతరం స్మార్ట్ కిచెన్ భవన నిర్మాణ పనులు పరి శీలించి షాప్ నెంబర్ 10 చౌక దుకాణం ఆకస్మిక తనిఖీ చేపట్టారు ఈ కార్యక్ర మంలో మండల తహసిల్దార్ విజయకుమార్, డిప్యూటీ తాసిల్దార్, మాధవి లత, ఆర్ ఐ ప్రసాద్, వీఆర్వోలు పాల్గొన్నారు.



## ఆడపిల్లలను బ్రతకనిద్దాం చదివిద్దాం




**రాజుపాలెం, జులై 22, ప్రభాతవార్త.**
నేటి సమాజంలో ఆడపిల్లను బ్రతకనిద్దాం, చదివిద్దాం అని విద్యాశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు తెలిపారు. బేటి బచావో బేటి పడావో అనే కార్యక్రమం బుధవారం కొర్రపాడు, వెలవలి గ్రామాల్లో గల జిల్లా పరిషత్ ఉ న్నత పాఠశాలలో జిల్లా స్త్రీసంక్షేమఅధికారి ఆదేశాల మేరకు నిర్వహించడ మైనది. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్లు, పాఠశాల ప్రధానోపాధ్యా యులు మాట్లాడుతూ బాలికల పట్ల వివక్షత చూపకుండా మగ పిల్లలతో స మానంగా చదివించాలని తెలిపారు. ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్ 181, మ రియు 1098 నెంబర్ల ద్వారా సహాయ సహకారాలు వివరించారు. మిషన్ వాత్సల్య సేవలు, మన చట్టాలు వాటిపైన అవగాహన కల్పించారు. ఈ కా ర్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు సురేష్ బాబు, ఉమామహేశ్వరమ్మ, అంగన్వాడి సూపర్వైజర్లు ఈశ్వరమ్మ, నాగరత్నమ్మ, మరియు అంగన్వాడి కేంద్రాల కార్యకర్తలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మ్ పాండ్ల నిర్మాణానికి రాయితీలు

**వ్యక్తిగత, సామూహిక ఫార్మ్ పాండ్లకు ప్రభుత్వ ప్రోత్సాహం**

**ముద్దనూరు, జులై 22 ప్రభాతవార్త:**
మండల వ్యాప్తంగా ఎల్నినో ప్రభావంతో తీవ్ర నీటి కొరత నెలకొన్న నేపథ్యంలో రైతులకు ఊరట కల్పించేందుకు ఉద్యాన శాఖ ఫార్మ్ పాండ్ల నిర్మాణానికి ఆకర్షణీయమైన సబ్సిడీలను అందజేస్తోందని ఉద్యాన శాఖ అధికారులు మల్లేశ్వర్ రెడ్డి తెలిపారు.



వ్యక్తిగత రైతులు 20x20x3 మీటర్ల పరిమాణంలో ఫార్మ్ పాండ్ నిర్మిం చుకుంటే సుమారు రూ.1,80,000 వ్యయం అవుతుందని, ఇందులో ప్రభు త్వం 50 శాతం సబ్సిడీగా రూ.90,000 అందజేస్తుందని వివరించారు. అ లాగే, రైతులు సమూహంగా కలిసి కమ్యూనిటీ ఫార్మ్ పాండ్లు నిర్మించుకుంటే 100x100x3 మీటర్ల పరిమాణంలో నిర్మాణానికి సుమారు రూ.25 లక్షలు వ్యయం అవుతుందని తెలిపారు. ఇందులో ప్రభుత్వం 75 శాతం సబ్సిడీగా రూ.18,75,000 వరకు ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. అ ర్హత కలిగిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. ఆసక్తి గల రైతులు తమ గ్రామ రైతు సేవా కేంద్రంలో పట్టాదారు పా సుపుస్తకం, ఆధార్ కార్డు, 1బి (భూమి వివరాలు), బ్యాంకు పాస్‌బుక్ ప్రతు లను సమర్పించి దరఖాస్తు చేసుకోవచ్చని ఉద్యాన శాఖ అధికారులు మల్లేశ్వర్ రెడ్డి తెలిపారు. రైతులు ఈ పథకాన్ని వినియోగించుకుని వర్షాభావ పరిస్థి తుల్లో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచుకోవాలని వారు సూచించారు.

## వైభవంగా నరసింహస్వామి జన్మనక్షత్ర పూజలు

**మదనపల్లె, జులై 22 ప్రభాతవార్త :**
పట్టణ సమీపంలోని అనపగుట్ట శ్రీవారి నగర్‌లో వెలసియున్న శ్రీ అభయలక్ష్మీనరసిం హస్వామి ఆలయంలో బుధవారం శ్రీలక్ష్మి నరసింహస్వామి స్వాతినక్షత్రం పూజలు వైభ వంగా జరిగాయి. స్వామివారి జన్మనక్షత్రం స్వాతి కావున గోపూజ, స్వామివారికి విశేష అ లంకరణ ఘనంగా నిర్వహించారు. స్వామివా రికి ఉదయం 6గంటలకు విశేష ద్రవ్యములతో ప్రత్యేక అభిషేకం, ప్రత్యేక అలంకరణ నిర్వ హించారు. ఆలయ నిర్వాహకులు, ప్రధాన అ ర్చకులు రమేష్‌స్వామి ఆధ్వర్యంలో స్వామివా రికి ఘనంగా పూజలు జరిగాయి. అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివా రిని దర్శించుకొని పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గోపూజ ఘ నంగా జరిగింది.


అలంకరణలో నరసింహస్వామి

## ఆరోగ్య సేవలు మరింత మెరుగుపరచాలి


రేగళ్ల పీహెచ్సీని సందర్శించిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ హెల్త్

**పీలేరు జులై 22 ప్రభాతవార్త:**
ఆరోగ్య సేవలు మరింత మెరుగుపరచాలని సెంట్రల్ బ్యూరో ఆఫ్ హెల్త్ ఇంటెలిజెన్స్ డిప్యూటీ డైరెక్టరు డాక్టర్ జి. రామచంద్ర, జిల్లా అధికారి ఓబుౖరె డ్డి అన్నారు. బుధవారం మండలంలోని రేగళ్ల పీహెచ్సీని సందర్శించారు. ఆ రోగ్య కేంద్రంలో అమలవుతున్న సంక్రమణ వ్యాధులు, అసంక్రమణ వ్యాదులు కార్యక్రమాలపై సమగ్రంగా పరిశీలించారు. రికార్డులు, నివేదికలు, గణాం కాలు, సేవలు అమలు తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు మరింత సమర్థవంతమైన, మెరుగైన సేవలు అందించా లని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాధామాధవి, డాక్టర్ సుబ్రమణ్యం, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి శ్రామికులకు పనులు కల్పించాలి



**దువ్వూరు, జులై 22, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని 23 గ్రామపంచాయతీల్లో ఉపాధి హామీ పథకంలో భా గంగా శ్రామికులకు పనులు కల్పించాలని ఎంపీడీవో సుబ్బారెడ్డి అన్నారు. బు ధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ పనులపై సమీక్ష ని ర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్నీనో ప్రభావంతో వర్షాలు లేవని శ్రామికులు ఇళ్ల వద్దనే ఉన్నారని పనులను గుర్తించి వారికి ఉ పాధి హామీ పనులను కల్పించాలన్నారు. ప్రస్తుతం 240 మంది పనిచేస్తు న్నారని ఈ సంఖ్యను 1000కి పెంచాలని ఆదేశించారు. అలాగే ఎవరైనా రైతులు పండ్లతోటలు చేసుకుంటే వారికి ఉపాధి హామీ ద్వారా ప్రోత్సాహకం అందిస్తారని అంతేగాక సబ్సిడీ మొక్కలు అందిస్తారని వీటిని వినియోగించు కోవాలని తెలిపారు. అలాగే ఉపాధి హామీకి సంబంధించిన రికార్డులను సక్ర మంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏపీఓ లక్ష్మీ నారా యణ, డిప్యూటీ ఎంపీడీవో వెంకట రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 5623 విద్యార్థులకు తల్లికి వందనం

**దువ్వూరు, జులై 22, ప్రభాతవార్త:**
15 గ్రామ సచివాలయాల పరిధిలో 5623 మంది విద్యార్థులు ఉన్నారని వారందరికి తల్లికి వందనం పథకం కింద నిధులు జమ అయినట్లు ఎంఈఓ రమణ, భాస్కర్ లు తెలిపారు. ప్రతి విద్యార్థికి 13 వేల రూపాయలు చొప్పున తమ తల్లుల ఖాతాల్లో జమ అయ్యిందని, ఎవరికైనా ఖాతాలో జమ కాకపోతే వాటి వివరాలు గ్రామ సచివాలయం వద్ద తీసుకొని తిరిగి అందజేస్తే ఆ డబ్బులు పడతాయని తెలిపారు. తల్లికి వందనం డబ్బులు ఉదయం 11 గం టల నుండి తల్లిదండ్రుల ఖాతాల్లో జమ అవుతున్నట్లు వారు తెలిపారు.

# పంటల బీమా చెల్లింపునకు 24 వరకు గడువు

**వేంపల్లె జులై 22 ప్రభాతవార్త**
వాతావరణ ఆధారిత పంటలైన పత్తి, చీని, అరటి, వేరుశెనగ తదితర పం టలకు సంబంధించి ఖరీఫ్ సీజన్‌కు బీమా ప్రీమియం చెల్లింపునకు ఈనెల 24 వరకు గడువు ఉందని, రైతులు బీమా ప్రీమియం చెల్లించి తమ పంటలను న మోదు చేసుకోవాలని వేంపల్లె మండల వ్యవసాయ అధికారి బాల గంగాధర్ రెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని అలవలపాడు, ముతుకూరు గ్రా మాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ ఫసల్ బీమా యోజన పథకం కింద 12 రకాల పంటలకు బీమా వర్తిస్తుందన్నారు. ఖరీఫ్ సీజన్ లో పిఎం ఫసల్ బీమా కింద ఎంపికైన పంటల్లో బీమా ప్రీమియం చెల్లింపునకు వరికి ఆగష్టు 15 వరకు గడువు ఉం దన్నారు. రబీ సీజన్ లో వరికి డిసెంబర్ 31 వరకు గడువు ఉందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అంతే కాకుండా రైతులు ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరి నగదు బిల్లు తీసుకోవాలన్నారు. ఖరీఫ్ లో సాగుచేసిన అన్ని పంటలకు ఈ పంట నమోదు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పంటల బీమాతోనే రైతులకు భరోసా

**మైదుకూరు, జులై 22, ప్రభాతవార్త:**
మండలంలోని ఆదిరెడ్డిపల్లె, తిప్పిరెడ్డిపల్లె గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వ ర్యంలో మంగళవారం "పొలం పిలుస్తోంది" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పంటల బీమా, భూసార పరీక్షలు, ఎరువుల వినియో గం, పోషక నిర్వహణ, ఉద్యాన పంటల సంరక్షణపై అధికారులు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో అ రటి, పసుపు, ఉల్లి వంటి పంటలు సాగు చేస్తున్న రైతులందరూ తప్పనిసరిగా ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన కింద పంటల బీమా నమోదు చేసుకో వాలని సూచించారు. అరటి పంటకు జూలై 24, ఇతర పంటలకు జూలై 31, వరి పంటకు ఆగస్టు 15 చివరి తేదీలుగా పేర్కొన్నారు. మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో యూరియా ఎరువు అందుబాటులో ఉందని, (తిశితిలీలీ) యాప్ ద్వారా పంటల ఆధారంగా యూరియా కేటాయింపు జరుగుతోందని తెలిపారు. అనంతరం డీఏటీ సెంటర్ శాస్త్రవేత్త కృష్ణప్రియ రైతులకు భూసార పరీక్షల ప్రాధాన్యతను వివరించారు. భూసార పరీక్షల నివేదిక ఆధారంగానే ఎరువులు వాడాలని, ఉద్యాన పంటల సాగులో పచ్చిరొట్ట ఎరువులు లేదా పశు వుల ఎరువులను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. భూమిలో కర్బన శాతం పెరగడం వల్ల నేల సారవంతమై అధిక దిగుబడులు సాధించవ చ్చని తెలిపారు. ఉద్యాన పంటల్లో జింక్ లోపం అధికంగా కనిపిస్తుందని, దాన్ని నివారించేందుకు ఎకరాకు 25 కిలోల జింక్ సల్ఫేట్ వేయాలని సూ చించారు. అరటి, పసుపు పంటల్లో పొటాష్ ఎరువుల వినియోగం తప్పనిస రిగా చేయాలని రైతులకు వివరించారు. ఖరీఫ్-2026 పంటల బీమా ప్రీమి యం (ఎకరాకు రైతు చెల్లించాల్సిన మొత్తం) వరి - 85, కందులు - 36, జొన్న - 38, మినుములు - 38, ఉల్లిపాయ - 91, పసుపు -182, అరటి - 3,061. ఈ ప్రీమియంలో 90 శాతం మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందని, రైతులు స్వల్ప మొత్తాన్ని మాత్రమే చెల్లిస్తే సరిపోతుందని అధికారులు తెలి పారు. సమీపంలోని రైతు సేవా కేంద్రాలు, బ్యాంకులు లేదా ఆన్‌లైన్ ద్వారా రైతులు నిర్ణీత గడువులోపు నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో గ్రామాల రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# రాష్ట్ర స్థాయి సమత వర్క్ షాప్‌ను జయప్రదం చేయండి

**ప్రొద్దుటూరు అర్బన్ జులై 22 ప్రభాతవార్త**
రాష్ట్ర స్థాయి సమత వర్క్ షాప్ పోస్టర్ ను జనవిజ్ఞాన వేదిక సీనియర్ నా యకులు డా. డి. నరసింహారెడ్డి, గైనకాలజిస్ట్ డా. జయసత్య బుధవారం మమత హాస్పిటల్ నందు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా డా.నరసిం హారెడ్డి మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ జన విజ్ఞాన వేదిక సమతా విభాగం ఆధ్వర్యంలో ఒంగోలులోని పేస్ కాలేజీలో రాష్ట్రస్థాయి మహిళా సదస్సు జరు గుతుందని, ఈ సదస్సుకు రాష్ట్రంలోని నలుమూలల నుండి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని, కావున ప్రొద్దుటూరు ప్రాంతం నుండి కూడా మహిళ లు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సదస్సులో ముఖ్యంగా మహిళలు ఆరోగ్యం మహిళలు చట్టాలు, మహిళలు విద్య మహిళ లు స్వావలంబన అంశాలపై చర్చ జరుగుతుందని ,ఈ సదస్సుకు ముఖ్య వక్త లుగా ఆర్థిక శాస్త్రవేత్త బోడపాటి సృజన ,నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ డా.విజయలక్ష్మి, డా. కరుణశ్రీ, డా. విరించి విరివింటి, మాజీ శాసనమండలి నాయకులు జెవివి అధ్యక్షులు కే.ఎస్. లక్ష్మణ రావు హాజరవుతున్నారని ఆయ న తెలిపారు. గైనకాలజిస్ట్ డా. జయసత్య మాట్లాడుతూ రాష్ట్రంలో మద్యపా నాన్ని నిషేధించాలని, మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు ఆరికట్టాల ని, మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదించాలని, మహిళలు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని, బాల్య వివాహాలు అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటి సభ్యులు సునీత, సమ త నాయకులు మీనా, శిరీష తదితరులు పాల్గొన్నారు.




## 15 కుటుంబాలు టీడీపీలో చేరిక



**బద్వేలు అర్బన్, జులై 22, ప్రభాతవార్త**
బద్వేలు నియోజకవర్గం అట్లూరు మండలం రెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని హరిజనవాడకు చెందిన 15 కుటుంబాలు వైఎస్సార్‌సీపీని వీడి తెలు గుదేశం పార్టీలో చేరాయి. స్థానిక టీడీపీ నాయకులు రాధాకృష్ణ రెడ్డి, చిన్న రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. బద్వేలు పట్టణంలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి కొత్తగా పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంచూరు సూ ర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంపై ప్రజల్లో విశ్వాసం రోజురోజుకూ పెరుగుతోందని, అదే కారణంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, కుటుంబాలు స్వచ్ఛందంగా టీడీపీలో చేరుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సాధారణ సర్వసభ్య సమావేశమునకు

# సభ్యులు తప్పక హాజరు కావాలి

**రాయచోటి జులై 22 ప్రభాతవార్త**
అన్నమయ్య జిల్లా రాయచోటిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు 25 శనివారం న ఉదయం 10 గంటలకు సాధారణ సర్వసభ్య సమా వేశమునకు సభ్యులు తప్పక హాజరు కావాలని రాయచోటి మండల ఎంపీడీవో పరిపూర్ణ అరుంధతి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆమె ఈ సందర్భంగా తెలియజేస్తూ మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు మరియు ఆహ్వానితులు అందరూ పై సమావేశమునకు వీలు కలుగజేసుకొని తప్పక హాజరు కావలసినదిగా కోరారు. మండల స్థాయి అధికారులు తమ ప్రగతి నివేదికలతో తప్పక హాజరు కావలసి ఉంటుందన్నారు. సమావేశమునకు రెండు రోజులు ముందు తమ శాఖ యొక్క ప్రగతి నివేదికలను మండల పరిషత్ కార్యాలయం నందు సమర్పించవలెనని తెలియజేశారు. ఈ సమావేశంలో త్రాగునీరు మరియు పారిశుధ్యం పై సమీక్ష విద్యా మరియు మధ్యాహ్న భోజన పథకం పై సమీక్ష మరియు మండలంలో జరుగుతున్న అన్ని రకాల పనులపై సమీక్ష జరుగుతుందని కావున అందరూ తప్పక హాజరు కావాలని ఆమె కోరారు.

### తల్లుల ఖాతాల్లో

# తల్లికి వందనం నిధులు జమ

**జిల్లాలో 1,92,728 మంది విద్యార్థులకు లబ్ధి**
**ఈ నెల 24న పాఠశాలలు,**
**జూనియర్ కళాశాలల్లో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్**
**జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**

**మదనపల్లె క్రైం, జులై 22 ప్రభాతవార్త.**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమ లు చేస్తున్న ఖితల్లికి వందనంఖి పథకం ద్వారా రెండవ ఏడాది జిల్లాలో 1,92, 728 మంది పిల్లలకు సంబంధించి, మొత్తం 1,22,076 మంది తల్లులు, సం రక్షకుల బ్యాంక్ ఖాతాల్లో నిధులు జమ అయినట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పేదరికం ఏ ఒక్కరి చదువుకు అడ్డంకి కాకూడదని, ప్రతి విద్యార్థి బాగా చదువు కుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే ప్రభు త్వ ప్రధాన ఆకాంక్ష అని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్య త్తుకు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల భాగస్వామ్యం ఎంతో కీలకమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగా ఈ నెల 24న జిల్లాలోని 2,259 ప్రభుత్వ పాఠశాలలు మరియు జూనియర్ కళాశాలల్లో ఖిమెగా పేరెంట్‌టీచర్ మీటింగ్ 4.0ను ఒక పండుగ వాతావరణంలో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రజాప్రతినిధు లు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఉదయం 9.00 గంటలకు తల్లిదండ్రులు, దాతలు, పూర్వ విద్యార్థులు, స్కూల్ మేనే జ్‌మెంట్ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు. అధికారులకు ఘన స్వాగతం తెలపాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలతో కలిసి తరగతి గదుల్లో కూర్చో వడం, ఫోటో కార్నర్ / సెల్ఫీ పాయింట్ ఏర్పాటు, అలాగే దీక్ష మరియు లీప్ యాప్స్ కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్ నిర్వహణ, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల మధ్య ముఖాముఖి సమావేశం జరిపి, విద్యార్థుల విద్యా ప్రగతిపై సమగ్రంగా చర్చించాలన్నారు. తల్లిదండ్రులుఉపాధ్యాయులువిద్యార్థుల మధ్య ఆత్మీయ అనుబంధాన్ని, భాగస్వామ్యాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. మెగా పీటీఎం-4.0ను అత్యంత ప్రతిష్టా త్మకంగా నిర్వహించేందుకు జిల్లా విద్యాశాఖాధికారి, అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినే టర్, డిప్యూటీ ఈఓలు సమన్వయంతో పనిచేస్తూ, ఎంఈఓలు, ప్రిన్సిపాళ్ళు, హెచ్‌ఎంలు మరియు ఉపాధ్యాయులకు విస్తృత ఏర్పాట్లు చేయాలని ఆదేశిం చినట్లు కలెక్టర్ నిశాంత్ కుమార్ వివరించారు.



## అమృత నగర్‌లో ఉచిత కంటి పరీక్షలు



**ప్రొద్దుటూరు అర్బన్ జులై 22 ప్రభాతవార్త**
రోటరీ సర్వీస్ కాంప్లెక్స్ ట్రస్ట్, ప్రొద్దుటూరు జిల్లా అందత్వ నివారణ సొసై టీ మరియు రోటరీ క్లబ్ ప్రొద్దుటూరు ఆధ్వర్యంలో బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు మీడియం అమృత నగర్ కొత్త సచివాలయం నందు ఉచిత ఐఓఎల్ సర్జరీ కొరకు పరీక్ష శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 80 మందికి పరీక్షలు చేయగా అందులో దరిదాపు 29 మందికి ఐఓఎల్ సర్జరీకి ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు కొవ్వూరు రమేష్ రెడ్డి, రోటరీ ట్రస్ట్ హాస్పిటల్ కార్యదర్శి బెపారి జాకీర్ అహ్మద్, రోటరీ క్లబ్ కార్యదర్శి గండ్లూర్ శ్రీధర్ శర్మ, వైస్ ప్రెసిడెంట్ కే రవి కుమార్ రెడ్డి,ట్రస్ట్ జాయింట్ సెక్రెటరీ తిరుమల బాల సూర్యరావు, రాజకు మార్,శ్రీరాముల వెంకటేశ్వర్లు,వడ్డి రవికుమార్, రొటీరియన్ జీవి రమణ, రోటరాక్టర్స్ చంద్రబాబు, ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెమోరియల్ ఆరోగ్య కేంద్రం తనిఖీ

**కలికిరి, జులై 22, ప్రభాతవార్త:**
కలికిరి కమ్యూనిటీ హెల్త్ సెంటర్(సీహెచ్‌సీ)ని బుధవారం సెంట్రల్ బ్యూరో ఆఫ్ హెల్త్ ఇంటెలిజెన్స్(సీబీహెచ్‌ఐ) మానిటరింగ్ మరియు మూల్యాంకన ప ర్యటనలో భాగంగా బెంగళూరులోని సీబీహెచ్ఐ ఉప సంచాలకులు జి.రామ చంద్రరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మెడికల్ ఆఫీసర్ డా.వై.పవన్‌కుమార్‌తో ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులు, నిర్వహణపై వివరాలు తె లుసుకొని ఆసుపత్రి రికార్డు గదిని పరిశీలించారు. అనంతరం మెడికల్ సూప రింటెండెంట్ వైద్యులు మరియు సీహెచ్‌సీ సిబ్బందితో సమావేశమై అంటు వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు, తదితర నివేదికల సమర్పణ విధానంపై సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం అమలులో ఉన్న రిపోర్టింగ్ వ్యవస్థను పరిశీ లించి నివేదికలను సకాలంలో కచ్చితంగా పంపించేలా అవసరమైన సూచన లు చేశారు. వచ్చే నెల నుంచి సాధారణంగా పంపుతున్న నివేదికలతో పాటు 16 అంటువ్యాధులకు మరియు 4 అసంక్రమిత వ్యాధులకు సంబంధించిన ప్రత్యేక నివేదికలను నిర్దేశిత నమూనాలో క్రమం తప్పకుండా సమర్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్, వై ద్యులు, సీహెచ్‌సీ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## చెత్త డంప్ తొలగింపు పర్యవేక్షణ



**బద్వేలు, జులై 22, ప్రభాతవార్త**
బద్వేల్ మండలంలోని అనంతరాజుపురంలో స్వచ్ఛ పథం కార్యక్రమంలో చెత్త తొలగింపును పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ సుంకే విజయ్ కుమార్ పర్యవేక్షించారు. బద్వేలు మండలం అనంతరాజుపురం గ్రామ పంచాయతీలో స్వచ్ఛ పథం కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిం చారు. సచివాలయ సిబ్బంది పర్యవేక్షణలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలోని ప్రధాన వీధుల్లో పేరుకుపోయిన చెత్త దంపులను గుర్తించారు. అనంతరం గ్రీన్ అంబాసిడర్లు చెత్తను తొలగించి ఎస్‌డబ్ల్యూపీసీ సెంటర్ కు తరలించినట్లు ఆయన తెలిపారు. దీంతో ఆలయ పరిసరాలు, ప్రధాన వీధులు పరిశుభ్రంగా మారాయి. ఈ సందర్భంగా అధికారులు గ్రామ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో సహకరించాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నిర్ణీత ప్రదేశాల్లోనే వేయాలని సూచించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.

## జాతీయ స్థాయి చిత్రలేఖన పోటీల్లో వేంపల్లి స్వామి వివేకానంద స్కూల్ విద్యార్థుల ఘన విజయం

**వేంపల్లె జులై 22 ప్రభాతవార్త**
భారతదేశ సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిష్ఠాత్మక జాతీయ చిత్రలేఖన పోటీల్లో వేంపల్లె స్వామి వివేకానంద హైస్కూల్ విద్యార్థులు అసాధారణ ప్రతిభ కనబర్చి పాఠశాలకు, వేంపల్లి పట్టణానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చారు.పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్య సంరక్షణ, ప్రకృతి సంపద పరిరక్షణ అంశాలపై నిర్వహించిన ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా 500 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఎనిమిది జిల్లాల పరిధిలో జరిగిన పోటీల్లో స్వామి వివేకానంద హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి తృతీయ బహుమతిని కైవసం చేసుకుని అందరి ప్రశంసలు అందుకున్నారు. విద్యార్థిని జీవన బహుమతిని గెలుచుకున్నారు. విజేతలకు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకోరి, ఐఏఎస్ ప్రశంసాపత్రాలు, మె మెంటోలు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాం డెంట్ రామాంజనేయురెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయడంలో జాతీయ స్థాయి పోటీలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ విజయం పాఠశాలకు గర్వకారణమని పేర్కొంటూ, విజేతలకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ప్రశంసిం చారు. విద్యార్థులు విద్యతో పాటు కళలు, క్రీడలు, సాంస్కృతిక రంగాల్లోనూ రాణించడం ఆనందదాయకమని తెలిపారు.

